VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : గురువారం 03.09.2026

సంపుటి : 09 సంచిక : 85 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



## ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిన మహా నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 02:

2

## ఢిల్లీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవార్డ్స్ 2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





- వైఎస్ ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్ళాలి
- దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు
- నెహ్రూ ముందు చూపుతో దేశం ఆకలి కేకల నుంచి ఆహార ఎగుమతుల వరకు చేరుకుంది
- దేశంలో మొట్టమొదటిసారిగా రైతు పండించే పంటకు మద్దతు ధరను అందించే చర్యలు చేపట్టిన ఘనత ఇంది రాగాంధీది
- దేశంలో ప్రతీ ఒక్కరికీ ఆహారభద్రత కల్పించాలని సోనియా గాంధీ గారు ఆహార భద్రత చట్టాన్ని తీసుకొచ్చారు
- అగ్రికల్చర్ యాక్ట్ తీసుకొచ్చి అసైన్డ్ భూములను పేదలకు పంచిన చరిత్ర ఇందిరాగాంధీ గారిది
- పీడీఎస్ విధానం తీసుకో తీసుకొచ్చి రేషన్ షాప్ ద్వారా నిత్యావసర సరుకులు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ సొంతం
- తెలంగాణలో 3 కోట్ల 48 లక్షల మందికి సొంబ బియ్యం అందిస్తున్నామంటే అనాటి కాంగ్రెస్ ప్రభుత్వాల కృషినే కారణం
- రైతులకు ఉచిత విద్యుత్ పై తొలి సంతకం చేసిన గొప్ప వ్యక్తి వైఎస్
- ఆనాడు 1300 కోట్లు విద్యుత్ బకాయిలు రద్దు చేసి... రైతులపై కేసులు ఎత్తివేసి రైతుల గుండెల్లో వైఎస్ రారాజుగా నిలిచారు
- తెలంగాణలో సాగు నీరు అందించేందుకు ప్రాణహిత చేవెళ్ల, కల్వకుర్తి ఎత్తిపోతల, ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రారంభించిన ఘనత వైఎస్ ది
- ఆనాడు వైఎస్ ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్ బీసీ ఇప్పుడు ఆగిపోయాయి
- వారి ఆశయాలను నూటికి నూరు శాతం కొనసాగిస్తాం
- ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్ బీసీ, కల్వకుర్తి ఎత్తిపోతల పూర్తి చేసి తెలంగాణ సమాజానికి అంకితమిస్తాం
- వైఎస్ చివరి కోరిక ఇంకా నెరవేరలేదు

న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 02:

▶ మిగతా 2లో

## జాతీయ జలభద్రతకు ఏకీకృత కార్యాచరణ అవసరం

- ప్రతి జల సంరక్షణ ఆస్తికి ప్రత్యేక గుర్తింపు, బాధ్యతగల సంస్థ, కొలవగల ఫలితం ఉండాలి
- సాగునీటి ప్రాజెక్టులు, జలాశయాల పునరుద్ధరణకు కేంద్రం సహకరించాలి
- ఏఐ ఆధారిత జల నిర్వహణకు సాంకేతిక, ఆర్థిక చేయూతనివ్వాలి

న్యూఢిల్లీ, వెలుతురు సెప్టెంబర్ 2:

దేశవ్యాప్తంగా చేపట్టే ప్రతి జల సంరక్షణ పనిని ఒకే జలభద్రతా ప్రణాళిక పరిధిలోకి తీసుకురావాలని



తెలంగాణ నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు. ప్రతి జల సంరక్షణ ఆస్తికి ప్రత్యేక గుర్తింపు ఉండాలని, దాని నిర్వహణకు బాధ్యత వహించే సంస్థను స్పష్టంగా నిర్దేశించాలని, ప్రతి పనిద్వారా కొలవగలిగే ఫలితం సాధించాలని ప్రతిపాదించారు.

## కుట్టు మిషన్ల పథకం ప్రొక్యూర్‌మెంట్ సెప్టెంబర్ 7లోపు పూర్తి చేయాలి

- కుట్టు మిషన్ల కొరకు ఇప్పటి వరకు 1,80,170 దరఖాస్తులు .. సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ
- బీసీ కుల సంఘాల కార్పొరేషన్ల చైర్మన్లకు కార్యాలయాలు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలి
- మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల సొంత భవనాల స్థలాల ఐడెంటిఫై కోసం ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ



- బీసీ సంక్షేమ శాఖ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:

▶ మిగతా 11లో

## పేదవాడి ఆత్మగౌరవమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం




- 3,475 రోజుల పాలనలో బీఆర్ఎస్ చేసిన అప్పులు, పెండింగ్ బిల్లులు చెల్లిస్తూనే.. 1,000 రోజుల్లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట
- 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.. ఇప్పటికే 2 లక్షలకు పైగా పూర్తి
- హైదరాబాద్‌లో పేదలకు ఖరీదైన ప్రాంతాల్లోనే ఇందిరమ్మ టవర్స్
- 20 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టు.. లబ్ధిదారుల ఎంపికకు పారదర్శక లక్కీ డ్రా
- ఇల్లు ఆడబిడ్డ పేరుతో రిజిస్ట్రేషన్.. పేదలపై ఒక్క రూపాయి భారం లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:

11

## అంగన్వాడి చరిత్రలో సంచలనం

- 50 ఏళ్ల అంగన్వాడి చరిత్రలో తొలిసారి నెల మొదటి తేదీనే సిబ్బంది ఖాతాల్లో జీతాలు
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీ టీచర్లు
- ప్రజా ప్రభుత్వానికి పాలాభిషేకాలతో ఆనందం వ్యక్తం చేసిన అంగన్వాడీ సిబ్బంది

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:

తెలంగాణ అంగన్వాడి చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. సుమారు 50 సంవత్సరాల అంగన్వాడి వ్యవస్థ చరిత్రలో తొలిసారిగా నెల మొదటి తేదీనే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు జీతాలు అందాయి.సె



ప్టెంబర్ నెల మొదటి తేదీన సిబ్బంది ఖాతాల్లో వేతనాలు జమ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇంతకాలం నెలలు గడిచినా జీతాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రతి నెల మొదటి తేదీనే జీతాలు అందుతుండటం జీవితాల్లో గొప్ప మార్పు తీసుకొచ్చిందని అంగన్వాడీ టీచర్లు పేర్కొన్నారు.


▶ మిగతా 2లో

## గ్లోబల్ సమ్మిట్- రక్ష ఎక్స్‌పోలో భాగస్వాములు కండి

- దేవరకద్ర డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూ కేటాయింపు
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు ఆహ్వానం
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 02:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్య మంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు.



భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సదస్సు నిర్వ హించనున్నట్లు తెలిపారు. సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో–2026ను ప్రారంభించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా పలు అంశాలపై కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు.

▶ మిగతా 2లో

## బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జె.సంగప్పలతో కలిసి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 02:

బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జె.సంగప్పలతో కలిసి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్గుండెపోటుకు గురై యశోదలో చికిత్స పొందుతున్న బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి తల్లి నాగం శ్రీదేవిని పరామర్శించిన కేంద్ర మంత్రినాగం శ్రీదేవి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీసిన కేంద్ర మంత్రి బండి సంజయ్మరో 2 రోజులపాటు అబ్జర్వేషన్ లో ఉంచుతామని చెప్పిన వైద్యులు ధైర్యంగా ఉండాలని నాగం వర్షిత్ రెడ్డికి చెప్పిన కేంద్ర మంత్రి ఇటీవల కాంగ్రెస్ నేతల దాడిలో ధ్వంసమైన నాగం వర్షిత్ రెడ్డి నివాసం ఆ సమయంలో అక్కడే ఉన్న నాగం శ్రీదేవి ఆ ఘటనలో గుండెనొప్పి రావడంతో సికింద్రాబాద్ యశోదకు తీసుకొచ్చి చికిత్స అందిస్తున్న నాగం వర్శిత్ రెడ్డి

## కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ

- తెలంగాణ వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రికి వినతులు
- ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో మంత్రి తుమ్మల భేటీ
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్‌తోనూ సమావేశమైన మంత్రి తుమ్మల
- భద్రాద్రి కొత్తగూడెంలో



11

ప్రాంతీయ కొబ్బరి అభివృద్ధి బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరిన తుమ్మల

- ఆయిల్‌పామ్ రైతులకు కనీస హామీ ధర (MGP) క్వింటాలుకు రూ.25,000గా నిర్ణయించాలని విజ్ఞప్తి

ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 02:

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం: మంత్రి పొన్నం ప్రభాకర్

- పంజాగుట్టలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్య నేతలు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పంజాగుట్టలోని వైఎస్సార్ విగ్రహానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రులు వైఎస్సార్‌తో తమకున్న అనుబంధాన్ని, ఆయన ప్రజా సేవలను స్మరించుకున్నారు.పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి



2

వైఎస్సార్ ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సాగునీరు, సంక్షేమ రంగాలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఆయన పాలనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని అన్నారు.

0

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిన మహా నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి

**ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 02:**
అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సాగు నీటి ప్రాజెక్టులు, ఔటర్ రింగు రోడ్డు వంటి అభివృద్ధి పనులు, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలతో పాలనపై చెరగని ముద్ర వేసిన నాయకుడు డాక్టర్ వైఎస్సార్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రి జి.వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, ఎం.అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:**
వైఎస్సార్ ప్రజలతో మమేకమై, వారి కష్టాలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసిన ప్రజా నాయకుడని మంత్రులు పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని అన్నారు.వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దివంగత ముఖ్యమంత్రికి నివాళులర్పించారు.

# గ్లోబల్ సమ్మిట్ - రక్ష ఎక్స్‌పోలో భాగస్వాములు కండి

రక్షణ ఎక్స్‌పో లో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగ పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు రక్షణ శాఖ మంత్రి హాజరై మార్గనిర్దేశం చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో–2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. రక్షణ ఎక్స్‌పో–2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు రక్షణ శాఖ సహకరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వాములు కావాలని సీఎం విజ్ఞప్తి చేశారు.హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర రక్షణ శాఖ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూ సేకరణ చేపట్టిందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలియజేశారు. రక్షణ శాఖ కోరినట్లు మొత్తం 1500 ఎకరాలు కోరినందున, మరో 750 ఎకరాలు సేకరించే ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాల (డీఆర్‌డీఎల్) ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాల కాలానికి భూమిని కేటాయించనున్నట్లు తెలిపారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర శక్తి శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం.అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు.



# ఎక్సైజ్ శాఖ బదిలీలల్లో పైరవీలకే పెద్దపీట

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 02:**
ఎక్సైజ్ శాఖలో ఎట్టకేలకు భారీ బదిలీల ప్రక్రియ ముగిసింది. బుధవారం మొత్తం 562 మంది అధికారులతో కూడిన జంబో బదిలీల జాబితాను ఉన్నతాధికారులు అధికారికంగా విడుదల చేశారు. నూతనంగా పోస్టింగ్‌లు దక్కించుకున్న అధికారులందరూ వీలైనంత త్వరగా, తక్షణమే తమకు కేటాయించిన కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గత కొన్ని నెలలుగా ఎక్సైజ్ శాఖలో ఉన్నతాధికారులైన డిప్యూటీ కమిషనర్లు (డీసీలు), అసిస్టెంట్ కమిషనర్లు (ఏసీలు), ఎక్సైజ్ సూపరింటెండెంట్లు (ఈఎస్‌లు) మొదలుకొని కానిస్టేబుళ్ల వరకు దశలవారీగా బదిలీల ప్రక్రియ సాగుతోంది. ఇందులో భాగంగానే తాజాగా మిగిలిన అధికారుల బదిలీలను కూడా పెద్ద సంఖ్యలో పూర్తి చేస్తూ తుది జాబితాను ప్రకటించారు.

### మంత్రుల పైరవీలు..‘చేతులు’ మారిన లక్షల రూపాయలు

ఎక్సైజ్ శాఖలో ఎప్పుడు బదిలీలు జరిగినా వివాదాలు చెలరేగడం మామూలైపోయింది. అయితే తాజా బదిలీల వెనుక పెద్ద ఎత్తున మంత్రుల పైరవీలు నడిచాయనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. అర్హత, సీనియారిటీ కంటే సిఫార్సులకే పెద్ద పీట వేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆయా కీలక స్థానాల కోసం (క్రీమీ పోస్టింగులు) లక్షల రూపాయలు చేతులు మారినట్లు సమాచారం. ఒక్కో పోస్టింగ్‌కు రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు వసూలు చేశారనే ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి.

### సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి అక్రమాల వ్యవహారం

తెలంగాణలో ఎక్సైజ్ శాఖలో ఈ బదిలీల వ్యవహారంలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా, పారదర్శకత లేకుండా సాగిన ఈ బదిలీల అక్రమాలను ఉద్యోగ సంఘాల నేతలు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. అర్హులైన అధికారులకు అన్యాయం జరిగిందని, పైరవీకారులకే ప్రాధాన్యత దక్కిందని వారు సీఎంకు వివరించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

## ఢిల్లీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవార్డ్స

# 2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- **వైఎస్ అభిమానులకు ఒక మాట గుర్తు చేస్తున్నా**
- **ఆయన రెండోసారి ప్రమాణస్వీకారం చేశాక ఒకే ఒక్క మాట చెప్పారు**
- **రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ఆయన జీవిత లక్ష్యం అని ఒకే ఒక్క మాట చెప్పారు**
- **కానీ ఆ కోరిక తీరకుండానే ఆయన మరణించారు**
- **రాహుల్ గాంధీని దేశానికి ప్రధాని చేయడమే వైఎస్ కు నిజమైన నివాళి**
- **ఇందుకు మీ అందరి మద్దతు అవసరం**
- **మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో మనమంతా కలిసి కష్టపడి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం.**
- **వ్యవసాయ రంగానికి వైఎస్సార్, స్వామినాథన్ అందించిన సేవలు చిరస్మరణీయం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 02:**
రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువచ్చిన ఇద్దరు మహనీయులు డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. న్యూఢిల్లీలో కేవీపీ వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి మరియు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ రంగానికి శాస్త్ర సాంకేతిక ఫలాలను డాక్టర్ స్వామినాథన్ అందిస్తే... రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందనే భరోసాను డాక్టర్ వైఎస్ఆర్ కల్పించారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఒకప్పుడు ఆకలి చావులతో అలమటించిన దేశాన్ని హరిత విప్లవంతో ఆహార భద్రత వైపు నడిపించిన ఘనత నాటి ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ దృఢ సంకల్పానికి, ఎం.ఎస్. స్వామినాథన్ లాంటి శాస్త్రవేత్తల కృషికి దక్కుతుందన్నారు. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్సార్... వ్యవసాయం అంటే కేవలం పంట మాత్రమే కాదని, ఆ పంటను పండించే రైతు కుటుంబం అని గట్టిగా నమ్మానని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, సాగునీరు, రుణాలు అందించడంతో పాటు వారి కుటుంబాలకు వైద్యం, విద్యను చేరువ చేసి రైతు సంక్షేమాన్ని తన పాలనలో ప్రధాన భాగంగా మార్చారని గుర్తుచేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సైతం విస్మరించలేని విధంగా రైతు సంక్షేమానికి వైఎస్సార్ బాటలు వేశారని ప్రశంసించారు. తన రాజకీయ ప్రస్థానంలో వైఎస్ఆర్ నాయకత్వంలో చీఫ్ విప్‌గా పనిచేయడం తనకు దక్కిన అరుదైన అవకాశమని భట్టి విక్రమార్క భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. 2009 ఎన్నికల తర్వాత కొత్తగా ఎన్నికైన 74 మంది యువ ఎమ్మెల్యేలకు అవగాహన కల్పించేందుకు వైఎస్సార్ సూచన మేరకు ఐదు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించామని చెప్పారు. ఆ తరగతులకు ప్రతిరోజూ హాజరైన వైఎస్సార్... దేశాన్ని సమైక్యంగా ఉంచుతూ పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సాధించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని యువ ఎమ్మెల్యేలకు ఉద్బోధించారని తెలిపారు. జీవితాంతం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన చేసిన దిశానిర్దేశం ఇప్పటికీ తమకు నిత్య స్ఫూర్తిదాయకమని చెప్పారు. డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, డాక్టర్ కె.వి.పి. రామచంద్రరావుల మధ్య ఉన్న స్నేహం ఎందరికో ఆదర్శమని ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. గుల్బర్గాలో విద్యార్థి దశ నుంచే ప్రారంభమైన వీరి ప్రయాణంలో, అప్పట్లో విద్యార్థి రాజకీయాల్లో ఎదురైన సమస్యల పరిష్కారం కోసం ప్రస్తుత ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వద్దకు వెళ్లేవారని, ఖర్గే గారు వారికి అండగా నిలబడి మార్గదర్శనం చేశారని గుర్తుచేశారు. మిత్రుడు భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలను సజీవంగా ఉంచేందుకు కె.వి.పి. రామచంద్రరావు 'డాక్టర్ వైఎస్ఆర్ అండ్ డాక్టర్ కెవిపి ఫౌండేషన్' స్థాపించి ఢిల్లీలో ఈ వేడుకను నిర్వహించడం వారి చిరకాల స్నేహానికి నిదర్శనమని కొని యాడారు. గ్రామీణ భారతదేశ అభ్యున్నతికి కృషి చేస్తున్న ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, వైఎస్సార్ ఫౌండేషన్ నిర్వాహకులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జాతీయ జలభద్రతకు ఏకీకృత కార్యాచరణ అవసరం

ప్రతి జల సంరక్షణ ఆస్తికి ప్రత్యేక గుర్తింపు ఉండాలని, దాని నిర్వహణకు బాధ్యత వహించే సంస్థను స్పష్టంగా నిర్దేశించాలని, ప్రతి పనిద్వారా కొలవగలిగే ఫలితం సాధించాలని ప్రతిపాదించారు.కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో నిర్వహించిన తొలి శాఖాపరమైన “జల్ సంచయ్–జన్ భాగీదారీ” సదస్సులో ఆయన ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన ఈ సదస్సును సహకార సమాఖ్య స్ఫూర్తితో కూడిన “టీమ్ ఇండియా” వేదికగా అభివర్ణించారు.జలభద్రతను కేవలం ఇంజినీరింగ్ బాధ్యతగానో, ప్రభుత్వ శాఖల కార్యక్రమంగానో చూడకూడదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తాగునీరు, వ్యవసాయ స్థిరత్వం, గ్రామీణ జీవనోపాధులు, పట్టణాల భద్రత, పర్యావరణ పరిరక్షణకు జలభద్రత అత్యంత కీలకమైన ప్రజా ఉద్యమంగా మారాలని పేర్కొన్నారు.వర్షపు నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని, ప్రతి ఇంటికీ అనువైన భూగర్భజల పునర్భరణ సదుపాయం, ప్రతి వ్యవసాయ క్షేత్రానికి అవసరమైన నీటి సంరక్షణ నిర్మాణం, ప్రతి గ్రామానికీ విశ్వసనీయమైన సామూహిక జలవనరు ఉండాలని సూచించారు. స్థానిక భౌగోళిక పరిస్థితులు, భూగర్భ జలధారలు, వర్షపు నీటి ప్రవాహం, వాస్తవ నీటి అవసరాల ఆధారంగా శాస్త్రీయంగా ఈ పనులను రూపొందించాలని చెప్పారు.ప్రస్తుతం ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన, ఆర్థిక సంఘం నిధులు, కాంపా, వాటర్‌షెడ్ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, స్థానిక సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా జల సంరక్షణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల మధ్య సమన్వయం లేకపోతే ప్రణాళికల్లో విచ్ఛిన్నం, అనువుకాని ప్రాంతాల ఎంపిక, పనుల పునరావృతం, నిర్వహణ లోపాలు తలెత్తే అవకాశం ఉందన్నారు.ప్రతి జల సంరక్షణ ఆస్తిని జియో ట్యాగింగ్ చేసి, ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతిపాదించారు. ఆ ఆస్తిని నిధుల మూలంతో అనుసంధానించడంతోపాటు దాని నిర్వహణకు బాధ్యత వహించే సంస్థను గుర్తించాలన్నారు. ఎన్ని నిర్మాణాలు చేపట్టామన్న సంఖ్యను కాకుండా, ఎంత నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించాం, ఎంత భూగర్భజల పునర్భరణ జరిగింది, నీటిమట్టాలు ఎంత మెరుగయ్యాయి, ఆస్తులు ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయి, ఏడాది పొడవునా ఎంత నీరు అందుబాటులోకి వచ్చిందనే ఫలితాల ఆధారంగా పనితీరును అంచనా వేయాలని సూచించారు.జల సంరక్షణలో తెలంగాణ సాధించిన విజయాలను వివరిస్తూ, 2025లో “జల్ సంచయ్–జన్ భాగీదారీ” కార్యక్రమంలో తెలంగాణ అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా గుర్తింపు పొందిందని, దేశంలోని అగ్రశ్రేణి 50 జిల్లాల్లో తెలంగాణకు చెందిన 13 జిల్లాలు స్థానం పొందాయని తెలిపారు.తెలంగాణలో మొత్తం 44,360 చెరువులు, జలవనరులు ఉండగా, వాటిలో 28,739 జలవనరుల్లో పనులు చేపట్టామని, 22,428 చోట్ల పునరుద్ధరణ పూర్తయిందని చెప్పారు. రాష్ట్రంలోని 74 భారీ, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా 74.51 లక్షల ఎకరాలకు సాగునీటి సామర్థ్యం సృష్టించగా, మరో 53.18 లక్షల ఎకరాల సామర్థ్యాన్ని వాస్తవ రూపంలోకి తీసుకురావాల్సి ఉందన్నారు.2026–29 మూడేళ్ల ప్రణాళికలో భాగంగా 17.28 లక్షల ఎకరాల్లో సాగునీటి సదుపాయాన్ని కొత్తగా కల్పించడం లేదా స్థిరీకరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రూ.46,110.35 కోట్ల వ్యయం అంచనా వేసినట్లు చెప్పారు. ప్రాజెక్టులకు అవసరమైన 4.43 లక్షల ఎకరాల భూమిలో 3.95 లక్షల ఎకరాలను సేకరించామని, మిగిలిన భూసేకరణతోపాటు 60,531 నిర్వాసిత కుటుంబాల పునరావాసాన్ని న్యాయబద్ధంగా, వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.చెరువుల గొలుసుకట్టు వ్యవస్థను ఫీడర్, మిగులు నీటి కాలువలతో సహా సమగ్రంగా పునరుద్ధరించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆక్రమణలు, అడ్డంకులను తొలగించి, పూర్తిస్థాయి నీటిమట్టం—ఎఫ్‌టీఎల్ పరిధిని పరిరక్షించడంతోపాటు అధికారిక రికార్డులను నవీకరించాలన్నారు. భూగర్భ జలధారలు, శిలల్లోని పగుళ్లు, వర్షపు నీటి ప్రవాహాన్ని శాస్త్రీయంగా పరిశీలించిన తరువాతే పునర్భరణ నిర్మాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు.భూగర్భజలాలను అధికంగా వినియోగిస్తున్న ప్రాంతాలు, కరవు ప్రభావిత ప్రాంతాలు, తాగునీటి కొరత ఉన్న గ్రామాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. పనులు ప్రారంభించకముందు ప్రాథమిక పరిస్థితులను నమోదు చేసి, వర్షాకాలం అనంతరం సాధించిన ఫలితాలను కొలిచి ప్రజలకు వెల్లడించాలన్నారు.పట్టణాల్లో పైకప్పు వర్షపు నీటి సంరక్షణ నిబంధనలను కఠినంగా అమలు చేయడంతోపాటు చెరువులు, వాటి ప్రవాహ మార్గాలను పరిరక్షించాలని మంత్రి కోరారు. సాయిరెడ్డి చెరువు, బతుకమ్మ కుంట, నల్లచెరువు అభివృద్ధి పనులను సమన్వయంతో చేపట్టిన పట్టణ జల సంరక్షణకు ఉదాహరణలుగా పేర్కొన్నారు.తెలంగాణలోని 159 భారీ, మధ్యతరహా జలాశయాల మొత్తం నిల్వ సామర్థ్యం సుమారు 929 టీఎంసీలు కాగా, 18 ప్రాజెక్టులకు సంబంధించి పరిశీలించిన 222.90 టీఎంసీల సామర్థ్యంలో 40.97 టీఎంసీలు, అంటే సుమారు 22.95 శాతం పూడిక కారణంగా కోల్పోయినట్లు అధ్యయనాల్లో వెల్లడైందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ నేపథ్యంలో దిగువ మానేరు, మధ్య మానేరు, కడెం జలాశయాల్లో ఆదాయ ఆధారిత ప్రయోగాత్మక పూడికతీత కార్యక్రమాలను ప్రారంభించామని చెప్పారు. సుమారు 9.51 లక్షల మెట్రిక్ టన్నుల పూడికను తొలగించడం ద్వారా 3.74 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించడం లక్ష్యమన్నారు. ఫలితాల ఆధారంగా శ్రీరాంసాగర్, నిజాంసాగర్, జూరాల, నాగార్జునసాగర్, మూసీ, పోచారం జలాశయాల్లోనూ ఇలాంటి పనులను పరిశీలించవచ్చని తెలిపారు.ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన కింద అర్హత కలిగిన తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందించాలని మంత్రి కోరారు. అవసరమైన చోట ప్రాజెక్టుల చేర్పు నిబంధనలను సడలించాలని, ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితుల్లో వెసులుబాటు కల్పించాలని, మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి రుణాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులను నిర్దిష్ట కాలపరిమితిలో మంజూరు చేయాలని, 2026 జూలై 29 అనంతరం సుప్రీంకోర్టు వైఖరి కారణంగా ప్రభావితమైన ప్రాజెక్టులకు మార్గదర్శకత్వం ఇవ్వాలని కోరారు. అంతర్రాష్ట్ర జల పంపిణీ అంశాలను సకాలంలో పరిష్కరించడంతోపాటు జలాశయాల సామర్థ్య అధ్యయనాలు, పునరుద్ధరణకు సాంకేతిక, ఆర్థిక సహకారం అందించాలన్నారు.వర్షపాతం, నదీ ప్రవాహాల అంచనా, జలాశయాల నిర్వహణ, ఆధార పూర్వక నిర్ణయాల కోసం కృత్రిమ మేధ—ఏఐ సాంకేతికతను వినియోగించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ దిశగా కేంద్ర జల సంఘం, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ రాష్ట్రాలతో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు.ప్రతి గ్రామం, ప్రతి పట్టణానికి ఒక జలభద్రతా ప్రణాళిక రూపొందించాలని, వాటిని రాష్ట్రస్థాయి ఏకీకృత జల ఆస్తుల రిజిస్టర్, ఉమ్మడి పనితీరు కొలమానాల వ్యవస్థతో అనుసంధానించాలని ప్రతిపాదించారు.“ఖర్చు చేసే ప్రతి రూపాయి, నిర్మించే ప్రతి జల సంరక్షణ ఆస్తి, భాగస్వామిని చేసే ప్రతి సమాజం—కొలవగలిగే, శాశ్వతమైన జల ప్రయోజనాన్ని అందించాలి” అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

చెరువుల పునరుద్ధరణ, ప్రజల భాగస్వామ్యం, జలాశయాల పూడికతీత ప్రయోగాల్లో తెలంగాణ అనుభవాన్ని ఇతర రాష్ట్రాలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు.

# అంగన్వాడి చరిత్రలో సంచలనం

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:**
కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, ఇంటి ఖర్చుల కోసం జీతాలపై ఆధారపడే తమలాంటి ఉద్యోగులకు నిర్ణీత తేదీన వేతనం అందడం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అంగన్వాడీ సిబ్బంది కొనియాడారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో అంగన్వాడీ సిబ్బందికి మొదటి తేదీనే జీతాలు అందేలా చర్యలు తీసుకున్నారని వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పలుచోట్ల అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సమస్యకు ప్రజా ప్రభుత్వం పరిష్కారం చూపిందని,



అంగన్వాడీ వ్యవస్థపై ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.అంగన్వాడీ సిబ్బంది కేవలం ఉద్యోగులు మాత్రమే కాదని, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పోషకాహారం నుంచి బాలల ఆరోగ్యం వరకు గ్రామీణ సమాజానికి కీలక సేవలు అందిస్తున్నారని తెలిపారు. అలాంటి సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారి జీతాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు.“మొదటి తేదీ జీతం.. అంగన్వాడీ సిబ్బంది ఆత్మగౌరవానికి ప్రభుత్వం ఇచ్చిన భరోసా” అని అంగన్వాడీ టీచర్లు అభివర్ణించారు. తమ కష్టాలను గుర్తించి, నిర్ణీత సమయంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కతో పాటు ప్రజా ప్రభుత్వానికి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సిబ్బంది హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా బీఆర్ఎస్ వ్యక్తిగత విమర్శలకు దిగుతోంది: నవీన్ ఆచారి

- **కవితకు అన్యాయం చేసి ఇప్పుడు ఆమెపైనే విమర్శలా?**
- **కాంగ్రెస్ వైఫల్యాలపై కవిత ఒక్కరే పోరాడుతున్నారు ఆత్మవిమర్శ చేసుకోక పోవడమే బీఆర్ఎస్ పతనానికి కారణం**

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 2:**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ వైఖరిని కూడా ప్రశ్నిస్తూ ప్రజల తరపున పోరాడుతున్నది తెలంగాణ రక్షణ సేన మాత్రమేనని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, ఆ పార్టీ నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని ఆయన పేర్కొన్నారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నవీన్ ఆచారి మాట్లాడుతూ నిజామాబాద్‌లో ఇటీవల నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో కవిత చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పాల్సిన బీఆర్ఎస్ నేతలు, ఆమె కాంగ్రెస్‌కు అనుకూలంగా పనిచేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేయడం రాజకీయంగా దిగజారుడు వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కవిత ఒక్కరే నిరంతరం ప్రశ్నిస్తున్నారని, సింగరేణి, ఆర్టీసీ కార్మికులు, వెలుగుమట్ల బాధితుల సమస్యలపై ఆమె స్పందిస్తున్నారని నవీన్ ఆచారి తెలిపారు. ప్రజల తరపున పోరాడాల్సిన బీఆర్ఎస్ తన బాధ్యతను విస్మరించడంతోనే కవిత ఆ పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారని అన్నారు.

### కవిత ఓటమిపై సమీక్ష ఎందుకు చేయలేదు?

నిజామాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో కవిత ఓటమికి దారితీసిన కారణాలపై బీఆర్ఎస్ నాయకత్వం ఇప్పటి వరకు సమగ్ర సమీక్ష ఎందుకు నిర్వహించలేదని నవీన్ ఆచారి ప్రశ్నించారు. అప్పటి ఇన్‌చార్జి మంత్రి ప్రశాంత్ రెడ్డితో పాటు పార్టీ పెద్దలు ఆ ఓటమిపై నిజాయితీగా సమీక్ష చేసి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదన్నారు. కామారెడ్డిలో కేసీఆర్ ఓటమి సహా వరుస ఎన్నికల్లో పార్టీ ఎదుర్కొన్న పరాజయాలపై ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన బీఆర్ఎస్ నేతలు, ప్రశ్నలు సంధిస్తున్న కవితపై ఎదురుదాడికి దిగడం వల్ల పార్టీకి మరింత నష్టం జరుగుతుందని అన్నారు. కవిత ఓటమికి కారణమైన వారే ఇప్పుడు ఆమెపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బాల్కొండ నుంచి పలువురు రైతులు కవితపై పోటీ చేసిన సమయంలో వారితో చర్చించి పోటీ నుంచి తప్పించేందుకు ఎందుకు ప్రయత్నించలేదని ప్రశాంత్ రెడ్డిని ప్రశ్నించారు. అనంతరం వారిలో కొందరిని పార్టీలోకి తీసుకుని నామినేటెడ్ పదవులు ఇచ్చారనే ఆరోపణలపై కూడా బీఆర్ఎస్ నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### కేసీఆర్ వ్యాఖ్యలకు విరుద్ధంగా విమర్శలు ఎందుకు?

ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించిన కేసులో కవిత పాత్ర లేదని కేసీఆర్ స్వయంగా చెప్పినప్పటికీ, బీఆర్ఎస్ నేతలు ఆమెను అవమానకర పదజాలంతో విమర్శించడం ఏమిటని నవీన్ ఆచారి ప్రశ్నించారు. కాళేశ్వరం అంశంలో కేసీఆర్‌కు నోటీసులు వచ్చినప్పుడు పార్టీ స్పందించిన విధంగానే, కవితకు సంబంధించిన కేసు సమయంలో పార్టీ ఎందుకు అండగా నిలబడలేదని నిలదీశారు. కవితకు షోకాజ్ నోటీసులు ఇవ్వకుండానే పార్టీ నుంచి సస్పెండ్ చేయడం ఏ విధమైన న్యాయమని ప్రశ్నించారు. కవితకు నోటీసులు ఇచ్చామని కొందరు బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని, అయితే నోటీసులు ఇవ్వకుండానే సస్పెన్షన్ జరిగిందన్న అంశాన్ని వారు గుర్తించాలని సూచించారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ కుమారుడి కారు ప్రమాదం ఘటనలో పోలీసుల వ్యవహారశైలిపై కవిత ప్రశ్నించడం కూడా తప్పుగా చూపడం సరికాదన్నారు. తప్పును తప్పుగా ప్రశ్నిస్తూ రాజకీయాల్లో హుందాతనాన్ని పాటిస్తున్న కవితపై చిల్లర వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ నేతలకు తగదన్నారు.

సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత విమర్శలకు దిగకుండా, విధానపరమైన అంశాలపై రాజకీయంగా సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకత్వానికి సూచించారు. జెన్–జీ కాలంలోనైనా చౌకబారు రాజకీయాలకు స్వస్తి పలకాలని అన్నారు.

### పసుపు బోర్డుతో రైతులకు ప్రయోజనం ఏమిటి?

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పసుపు బోర్డు పేరుతో రైతులను మభ్యపెడుతున్నారని నవీన్ ఆచారి ఆరోపించారు. పసుపు బోర్డు ద్వారా రైతులకు వాస్తవంగా లభించిన ప్రయోజనాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.పసుపు ధరలు పెరిగిన ప్రతిసారీ దానిని తమ ఘనతగా చెప్పుకోవడం కాకుండా, రైతులు కోరుతున్న విధంగా ఏటా మద్దతు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులను మోసం చేసే ప్రచారాలకు స్వస్తి పలకాలని అర్వింద్‌ను కోరారు.

### నిజామాబాద్ ప్రజల గుండెల్లో కవితకు ప్రత్యేక స్థానం

నిజామాబాద్ ప్రజల గుండెల్లో కవితకు ప్రత్యేక స్థానం ఉందని నవీన్ ఆచారి అన్నారు. ఎంపీగా, ఎమ్మెల్సీగా ఆమె చేసిన సేవలను ప్రజలు మరచిపోలేదన్నారు. ఇటీవల




నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభకు లభించిన స్పందనే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ ఏర్పాటు చేసిన అనంతరం నాలుగు నెలలకు నిజామాబాద్‌కు వచ్చిన కవితను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారని, తన సొంత ప్రజలను చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారని తెలిపారు. నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో పసుపు రైతుల సమస్యలు, జిల్లా సమస్యలు, తెలంగాణ అంశాలపై ఆమె పోరాటం చేశారని గుర్తుచేశారు. పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేసిన ప్రజలు, కార్యకర్తలు, నాయకులకు నవీన్ ఆచారి కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యాటక ప్రగతిలో తెలంగాణ కొత్త అడుగు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 02:**

1000 రోజుల ప్రజా పాలనలో తెలంగాణ పర్యాటక రంగం గణనీయమైన పురోగతి సాధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా తెలంగాణ దేశంలో కీలక పర్యాటక గమ్యస్థానంగా ఎదుగుతోంది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తైన సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక ప్రగతి నివేదికను వెల్లడించారు. "పాలసీ నుంచి పెట్టుబడుల వరకు.. గ్లోబల్ బ్రాండింగ్ నుంచి గిన్నిస్ రికార్డుల వరకు.. కొత్త టూరిజం ఉత్పత్తుల నుంచి భారీ మౌలిక వసతుల వరకు – తెలంగాణ టూరిజం అభివృద్ధిని వివరించారు. తెలంగాణ నూతన పర్యాటక విధానం 2025–30 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెచ్చిన మొదటి పర్యాటక విధానమిది.

**లక్ష్యాలు:**

- తెలంగాణను భారతదేశంలో అత్యంత ఇష్టపడే గమ్యస్థానంగా నిలపడమే ఈ విధాన ప్రధాన లక్ష్యం.
- పర్యాటక రంగంలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించడం
- కనీసం మూడు లక్షల మందికి అదనంగా ఉపాధి కల్పించడం
- పర్యాటకుల్ని ఆకర్షించడంలో దేశంలో తొలి ఐదు స్థానాల్లో తెలంగాణను నిలపడం
- రాష్ట్ర ఆదాయంలో 10 శాతం, అంతకంటే ఎక్కువగా టూరిజం నుంచి వచ్చేలా చూడటం
- రాష్ట్ర GDPలో పర్యాటక రంగం వాటాను పెంపొందించాలనే దిశగా కార్యాచరణ.
- రాష్ట్రవ్యాప్తంగా 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలు (STAs) గుర్తింపు.
- 6 టూరిజం క్లస్టర్లు – ఆధ్యాత్మిక, వారసత్వ, ఇకో–వెల్‌నెస్, హస్తకళలు, వాటర్–ఫ్లీట్, బౌద్ధ పర్యాటకం.
- పర్యాటక పెట్టుబడులకు GST ఇన్‌పుట్ సబ్సిడీ, పన్ను రాయితీలు, ఇతర ప్రోత్సాహకాలు.
- పర్యాటక ప్రాజెక్టులకు సింగిల్–విండో క్లియరెన్స్, TG-iPASS ద్వారా వ్యాపార సౌలభ్యం.
- PPP విధానంలో పర్యాటక ఆస్తుల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణకు 33–99 ఏళ్ల వరకు దీర్ఘకాలిక కేటాయింపుల విధానం.
- పెట్టుబడులు – ఉపాధి
- పర్యాటక ప్రగతే లక్ష్యంగా రూ.22,324 కోట్ల పెట్టుబడులు
- తెలంగాణ టూరిజం కాంక్లేవ్ ద్వారా ₹15,279 కోట్లు – 30 ప్రాజెక్టులు
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా మరో ₹7,045 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు
- మొత్తం పెట్టుబడి ప్రతిపాదనలతో సుమారు 90,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- 2025లో పూర్తైన రాష్ట్ర పర్యాటక ప్రాజెక్ట్ లు - 78
- వివిధ దశల్లో ఉన్న పర్యాటక ప్రాజెక్ట్ లు - 45
- రూ. 275 కోట్లతో కేంద్ర ప్రాయోజిత పథకాలు
- భువనగిరి కోట్ ఎక్స్‌పీరియెన్షియల్ జోన్ – ₹56.81 కోట్లు.
- అనంతగిరి ఎకో–టూరిజం జోన్ – ₹38 కోట్లు.
- బుద్ధవనం డిజిటల్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ – ₹25 కోట్లు.
- నిజాంసాగర్ ఎకో–టూరిజం – ₹10 కోట్లు.
- రామప్ప సస్టైనబుల్ టూరిజం సర్క్యూట్ – ₹73.74 కోట్లు.
- సోమశిల వెల్‌నెస్ & స్పిరిచ్యువల్ రిట్రీట్ – ₹68.10 కోట్లు.
- రేణుక ఎల్లమ్మ ఆలయ సౌకర్యాలు – ₹4.22 కోట్లు.

**పర్యాటకుల రాకలో రికార్డులు**

- 2023లో 5.84 కోట్ల మంది దేశీయ, 1.60 లక్షల మంది విదేశీ పర్యాటకులు
- 2024లో దేశీయ పర్యాటకుల సంఖ్య 8.82 కోట్లు, విదేశీ పర్యాటకుల సంఖ్య 1.55 లక్షలు
- 2025లో 8.48 కోట్ల మంది దేశీయ, 1.71 లక్షల మంది విదేశీ పర్యాటకులు రాష్ట్రాన్ని సందర్శించారు.
- 2026 ఆగస్టు వరకు ఇప్పటికే 7.71 కోట్ల మంది దేశీయ, 1.24 లక్షల మంది విదేశీ పర్యాటకులు తెలంగాణకు వచ్చారు.
- 2026 సంవత్సరంలో విదేశీ పర్యాటకుల తాకిడిలో సుమారు 10 శాతం వృద్ధి కనిపిస్తుండటం, రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి పర్యాటక సౌకర్యాలు మెరుగుపడుతున్నాయన డానికి నిదర్శనం
- తొలి తెలంగాణ టూరిజం కాంక్లేవ్
- తొలి తెలంగాణ టూరిజం కాంక్లేవ్ సెప్టెంబర్ 2025లో విజయవంతంగా నిర్వహణ
- పెట్టుబడిదారులు, హాస్పిటాలిటీ సంస్థలు, పరిశ్రమ భాగస్వాములు, ప్రభుత్వ సంస్థలకు ఒకే వేదిక
- Film-in-Telangana, T-MVT, Telangana Tourism Digital Card పోర్టల్స్ ప్రారంభం
- South Indian Bankతో టికెటింగ్ కియోస్క్, వెండింగ్ ప్లాట్‌ఫామ్ కోసం MoU
- తెలంగాణ వంటకాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రోత్సహించేందుకు TCETA–NICCT MoU

**గ్లోబల్ బ్రాండింగ్**

- "Zaroor Aana" బ్రాండింగ్‌తో తెలంగాణ టూరిజానికి కొత్త అంతర్జాతీయ గుర్తింపు
- PATA–Bangkok, WTM–London, MITT–Moscow, ITB–Berlin, JATA–Japan, IMEX–USA వంటి అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం
- అంతర్జాతీయ మీడియా ద్వారా తెలంగాణ టూరిజానికి గ్లోబల్ విజిబిలిటీ
- Tourism 2.0 – కొత్త పర్యాటక అనుభవాలు
- సంప్రదాయ సైట్‌సీయింగ్ నుంచి అనుభవ ఆధారిత "Tourism 2.0" వైపు తెలంగాణ.
- స్థానిక వంటకాలు, హస్తకళలు, సంస్కృతి, ప్రకృతి, సాహసం, ఆధ్యాత్మికత, వెల్‌నెస్‌కు ప్రాధాన్యం.
- తొలి దశలో హైదరాబాద్, యాదగిరిగుట్ట, భద్రాచలం, సోమశిల, వరంగల్, నాగార్జునసాగర్, వికారాబాద్, నల్లమల తదితర ప్రాంతాల అభివృద్ధి.
- DMOల ఏర్పాటు ద్వారా నాగార్జున సాగర్, వికారాబాద్‌ను గ్లోబల్ టూరిజం డెస్టినేషన్లుగా అభివృద్ధి చేసే చర్యలు.
- వీకెండ్ టూరిజం – 142 గమ్యస్థానాలు
- 100 Weekend Wonders of Tourism కార్యక్రమానికి రూపకల్పన
- రాష్ట్రవ్యాప్తంగా 142 Tourism Spots అభివృద్ధి, ప్రచారం.
- స్థానిక వంటకాలు, హస్తకళలు, సంస్కృతి, ప్రకృతి, సాహసాలను కలిపిన మల్టీ–ఎక్స్‌పీరియన్స్ ఐటినరరీలు.



- హోమ్‌స్టేలు, టూరిస్ట్ గైడ్లు, యువ టూరిజం క్లబ్స్, మ్యూజియంలు, GI ఉత్పత్తులతో స్థానిక పర్యాటకానికి ఊతం.
- SHGs, యువత, కళాకారులు, గైడ్లు, సాంస్కృతిక బృందాల కమ్యూనిటీ భాగస్వామ్యానికి ప్రాధాన్యం.
- తెలంగాణ టూరిజంలో Medical, Spiritual, Wellness, Wedding, Film & MICE Tourismకు ప్రత్యేక ప్రాధాన్యం.
- Bharat Future City పరిధిలో వెల్‌నెస్ పార్కులు, MICE, మెడికల్, వెడ్డింగ్ టూరిజం కోసం PPP/ప్రైవేట్ పెట్టుబడి ప్రతిపాదనలు.
- Film Tourism
- తెలంగాణను Film-Friendly Destinationగా తీర్చిదిద్దేందుకు "Film in Telangana" డిజిటల్ ప్లాట్‌ఫామ్.
- షూటింగ్ లొకేషన్లు, స్టూడియోలు, ప్రొడక్షన్/పోస్ట్–ప్రొడక్షన్ సదుపాయాలు, సినిమా అనుమతుల కోసం సింగిల్–విండో సమాచారం.
- బతుకమ్మ, బోనాలు, మేడారం జాతర, తెలంగాణ వంటకాలు, చేనేత, హస్తకళలు, జానపద కళలు టూరిజం బ్రాండింగ్‌లో భాగం.
- డిజిటల్ & GI టూరిజం
- తెలంగాణ టూరిజం కోసం ప్రత్యేక వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్ అభివృద్ధి ప్రక్రియ.
- GI–ట్యాగ్ ప్రాంతాలు, స్థానిక ఉత్పత్తులను టూరిజంతో అనుసంధానం.
- టూరిజం సదుపాయాల అభివృద్ధితో పాటు ఆపరేషన్స్ & మెయింటెనెన్స్‌పై ప్రత్యేక దృష్టి.
- జాతీయ స్థాయి అవార్డులు
- Today's Traveller Awards 2025 – Festival Category.
- THE WEEK – హైదరాబాద్ Best Heritage Tourism.
- Travel + Leisure Awards 2025 – Best Heritage Destination (Domestic).
- హైదరాబాద్‌కు National Culinary Destination అవార్డు.
- Outlook Traveller Awards 2025 – Best Indigenous Culinary Destination.
- హరిత హోటల్స్- వాటర్ స్పోర్ట్స్ టూరిజం
- టీజీటీడీసీ ఆధ్వర్యంలో 29 హరిత హోటల్ ల నిర్వహణ.
- హరిత హోటల్స్, రిసార్ట్స్, రెస్టారెంట్లలో ప్రొఫెషనల్ ఆపరేషన్, పీపీపీ మోడళ్లతో సేవలు, ఆక్యుపెన్సీ, ఆదాయ పెంపు.
- హుస్సేన్ సాగర్‌పై 120 సీట్ల డబుల్ డెక్కర్ క్రూయిజ్ "ముచుకుంద" ప్రారంభం.
- బోటింగ్, క్రూయిజ్, వాటర్ స్పోర్ట్స్, సౌండ్ & లైట్ షోలతో వాటర్ టూరిజానికి భారీ ఊతం.
- 2026లో ఎలక్ట్రిక్ ఓపెన్–టాప్ డబుల్ డెక్కర్ టూరిస్ట్ బస్సుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం.

**పర్యాటక ఆస్తుల పునరుద్ధరణ**

- వినియోగంలోకి నిరర్థకంగా ఉన్న పర్యాటక భూములు,
- పీపీపీ, ప్రొఫెషనల్ ఆపరేషన్ ద్వారా ఆస్తుల వినియోగం, ఆదాయం, ఆక్యుపెన్సీ పెంపుకు చర్యలు.

# చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు

- **అవసరం: డాక్టర్ భారతి కులకర్ణి, డైరెక్టర్ ఐసీఎంఆర్–ఎన్ఐఎన్**
- **హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్–నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌ను సందర్శించిన ఉత్తరాఖండ్ మీడియా బృందం**



**హైదరాబాద్ , వెలుతురు సెప్టెంబర్ 2, 2026:**

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) నిర్వహిస్తున్న హైదరాబాద్ ప్రెస్ టూర్‌లో భాగంగా ఉత్తరాఖండ్‌కు చెందిన 15 మంది సభ్యుల మీడియా ప్రతినిధి బృందం ఈ రోజు హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్–నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఐసీఎంఆర్–ఎన్ఐఎన్)ను సందర్శించింది.పోషకాహార పరిశోధన, ప్రజారోగ్య అవగాహన కోసం ఆ సంస్థ చేసిన మార్గదర్శక కృషి సహా... జాతీయ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలకు అవసరమైన సమాచారాన్ని అందించడంలో దాని పాత్రను గురించి పాత్రికేయులకు ఈ పర్యటన ఆచరణాత్మక అవగాహన కలిగించింది.ప్రతినిధి బృందాన్ని ఉద్దేశించి ఐసీఎంఆర్–ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ భారతి కులకర్ణి మాట్లాడుతూ... ఆహార కూర్పు, పోషక అవసరాలు, ఆహార మార్గదర్శకాలపై శాస్త్రీయ ఆధారాలను రూపొందించడంలో తమ సంస్థ కార్యకలాపాలను వివరించారు. దేశీయ ఆహార పదార్థాల్లోని శక్తి, ప్రోటీన్, సూక్ష్మపోషకాలు, ఖనిజాల వివరాలను తెలియజేసే సమగ్ర పోషకాహార సమాచారాన్ని ఇండియన్ ఫుడ్ కంపోజిషన్ టేబుల్స్ (ఐఎఫ్‌సీటీ) అందిస్తాయన్నారు. ఈ పట్టికలు పరిశోధకులకు, ఆహార పరిశ్రమకు, ప్రజారోగ్య విధాన రూపకర్తలకు కీలకమైన రిఫరెన్స్ మెటీరియల్‌గా ఉపయోగపడతాయని డాక్టర్ భారతి వివరించారు.భారత చట్టబద్ధమైన పోషకాహార కార్యక్రమాలకు పునాదిగా నిలుస్తూ... వివిధ శారీరక వర్గాలు, వయస్సుల వారిలో పోషకాహార ప్రాథమిక స్థాయిలను నిర్వచించే భారతీయుల పోషకాహార అవసరాలు–సిఫార్సు చేసే ఆహార భత్యాలు (ఆర్‌డీఏల) ప్రాముఖ్యతను డాక్టర్ కులకర్ణి ప్రముఖంగా ప్రస్తావించారు.భారతీయుల కోసం ఆహార మార్గదర్శకాలు (డీజీఐ)లోని కీలక సూత్రాలను ప్రస్తావిస్తూ... చిన్నతనం నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని డాక్టర్ కులకర్ణి సూచించారు. రెండు సంవత్సరాల్లోపు వయస్సు గల పిల్లలకు అదనపు చక్కెర అస్సలు ఇవ్వకూడదని సూచించే మార్గదర్శకాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు.పోషకాహార లోపం వల్ల కలిగే రెండు రకాల దుష్ప్రభావాలను గురించి ప్రస్తావిస్తూ... ఆధునిక జీవనశైలితో పాటు కొవ్వు, చక్కెర, ఉప్పు అధికంగా ఉండే ఆహార పదార్థాలను (హెచ్ఎఫ్ఎస్ఎస్) మితిమీరి తీసుకోవడం వల్ల ముఖ్యంగా పిల్లల్లో అధిక బరువు, ఊబకాయం వంటి సమస్యలు అధికంగా పెరుగుతున్నాయని డాక్టర్ కులకర్ణి ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార భద్రత, పోషకాహార భద్రత మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని చూపుతూ... కేవలం ఆహారం అందుబాటులో ఉండటం మాత్రమే పోషకాహార శ్రేయస్సుకు హామీనివ్వదని ఆమె వ్యాఖ్యానించారు. ఆహార వైవిధ్యం, ప్రవర్తనా మార్పు అనేవి ప్రజారోగ్యానికి అనివార్యమైన స్తంభాలని ఆమె స్పష్టం చేశారు.ఉత్తరాఖండ్‌కు చెందిన మండువా, ఝంగోరా, చోళై, కోడా వంటి దేశీయ పంటలు, చిరుధాన్యాల ద్వారా లభించే నిర్దిష్ట పోషక విలువల వివరాలను స్పష్టంగా అంచనా వేయడం కోసం వాటిపై పరిశోధనలు కొనసాగుతున్నాయని డాక్టర్ కులకర్ణి పేర్కొన్నారు. రక్తహీనత సమస్య తగ్గింపుపై రాగి (ఫింగర్ మిల్లెట్) వినియోగం ప్రభావాన్ని అంచనా వేసే వైద్యపరమైన, విశ్లేషణాత్మక అధ్యయనాలు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని ఆమె తెలిపారు.

### పోషకాహార సమాచార పంపిణీపై సాంకేతిక సమావేశాలు

ఐసీఎంఆర్–ఎన్ఐఎన్‌లోని పోషకాహార సమాచారం, కమ్యూనికేషన్–ఆరోగ్య విద్య (ఎన్ఐసీహెచ్ఈ) విభాగం అధిపతి, శాస్త్రవేత్త–జి డాక్టర్ సుబ్బారావు ఎం. గవరవరపు నిర్వహించిన సాంకేతిక సమావేశాలకూ మీడియా ప్రతినిధి బృందం హాజరైంది.డాక్టర్ సుబ్బారావు సమకాలీన పోషకాహార వైరుధ్యం గురించి ప్రసంగిస్తూ... పోషకాహార లోపం, సూక్ష్మపోషకాల లోపాలు, జీవనశైలి ప్రేరిత జీవక్రియ రుగ్మతల మధ్య సంబంధాన్ని విశ్లేషించారు. శాస్త్రీయ పోషకాహార సమాచారానికి, ప్రజల రోజువారీ వినియోగ అలవాట్లకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడంలో మీడియా నిపుణుల కీలక పాత్రనూ ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఆహారపు తాత్కాలిక పోకడలను తొలగించి, ఆధారాల–ఆధారితమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించడానికి బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ చేయాలని ఆయన మీడియా ప్రతినిధులను కోరారు.

### ప్రయోగశాల సందర్శనలు, సాంస్కృతిక పర్యటన

ఐసీఎంఆర్–ఎన్ఐఎన్‌లోని అధునాతన ప్రయోగశాల సదుపాయాలను జర్నలిస్టులు సందర్శించారు. ఆహార విశ్లేషణ, లిపిడ్ కెమిస్ట్రీలో జరుగుతున్న నిరంతర పరిశోధనలను పరిశీలించిన మీడియా ప్రతినిధులు పరిశోధకులతో సంభాషించారు.అనంతరం, పర్యటనలోని సాంస్కృతిక విభాగంలో భాగంగా ప్రతినిధి బృందం సాలార్ జంగ్ మ్యూజియాన్ని సందర్శించింది. హైదరాబాద్ చారిత్రక వారసత్వం, పురావస్తు సేకరణల గురించి మీడియా ప్రతినిధులకు అవగాహన కల్పించారు.




## తెలంగాణ వారసత్వ సంపదకు మరో అరుదైన గౌరవం

- **పాలంపేట 'గొల్లల గుడి'కి జాతీయ ప్రాధాన్య గుర్తింపు: మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం**



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:**

ములుగు జిల్లా పాలంపేటలోని చారిత్రక 'గొల్లల గుడి'కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు లభించడం పట్ల పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదకు దక్కిన మరో అరుదైన గౌరవమని పేర్కొన్నారు.రామప్ప ఆలయ పరిసరాల్లోని చారిత్రక కట్టడాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని చారిత్రక, పురావస్తు, సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను ప్రపంచ పర్యాటక పటంలో మరింతగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.'గొల్లల గుడి'కి లభించిన జాతీయ ప్రాధాన్య గుర్తింపు వల్ల ఈ ప్రాంతానికి పర్యాటకుల రాక పెరగడంతో పాటు తెలంగాణ వారసత్వ వైభవాన్ని దేశ, విదేశీ పర్యాటకులకు మరింత విస్తృతంగా పరిచయం చేసే అవకాశం ఏర్పడుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ చారిత్రక వారసత్వ పరిరక్షణకు, పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని ఏఎస్ఐ 'గొల్లల గుడి'ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తించింది.

## జనహృదయ నేత వైఎస్సార్‌కు ఘన నివాళి



- **డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 02:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, జనహృదయ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా ఈరోజు గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించాము. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారు, శ్రీ వరంగల్ మాజీ ఎంపీ బాపు గారు, శ్రీ చిన్నారెడ్డి గారు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు శ్రీ జితేందర్ గారు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని ఆ మహానేత ప్రజలకు అందించిన సంక్షేమ పాలనను, చిరస్మరణీయ సేవలను స్మరించుకోవడం జరిగింది. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా పాలించిన వైఎస్సార్ గారు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి మనందరికీ ఎప్పటికీ మార్గదర్శకం.

# హైదరాబాద్‌లో రాఘవ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ప్రారంభం




- **స్వదేశీ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేయాలి**
- **డిఆర్‌డిఓ మాజీ ఛైర్మన్ డాక్టర్ జి. సతీష్ రెడ్డి పిలుపు**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 02:**

భారతదేశ రక్షణ తయారీ రంగం గణనీయమైన ప్రగతిని సాధించిందని దేశవ్యాప్తంగా డెవలప్‌మెంట్–కమ్–ప్రొడక్షన్ భాగస్వాములు ఈరోజు క్షిపణులు, బాంబులు, గన్‌లను తయారు చేస్తున్నారని, అందులో ప్రైవేట్ పరిశ్రమల భాగస్వామ్యం దాదాపు 40 శాతంగా ఉందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి (R&D) మాజీ కార్యదర్శి, డిఆర్‌డిఓ (DRDO) మాజీ ఛైర్మన్, ప్రస్తుతం ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి. సతీష్ రెడ్డి అన్నారు. ఆత్మనిర్భర్ భారత్' చొరవ కింద భారత ప్రభుత్వం రక్షణ బడ్జెట్‌లో స్వదేశీ తయారీ కోసం ₹1.39 లక్షల కోట్లను కేటాయించిందని, ఇది భారతీయ పరిశ్రమలకు ఉన్న గొప్ప అవకాశానికి స్పష్టమైన సంకేతమని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారితో కలిసి "రాఘవ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ప్రైవేట్ లిమిటెడ్" (RADPL) ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి రూపాంతరం చెందిందని గుర్తుచేశారు. ఆర్మేనియా దేశం తన రిపబ్లిక్ డే పరేడ్‌లో మూడు భారతీయ ఆయుధ వ్యవస్థలను ప్రదర్శించిందని, ఇది మన దేశ రక్షణ పరిశ్రమకు ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. రాఘవ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తూ, సంస్థ గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు. కేవలం దేశీయ మార్కెట్‌పైనే కాకుండా ఎగుమతులపై కూడా ప్రధానంగా దృష్టి సారించాలని ఆయన కంపెనీ బృందానికి సూచించారు. RADPL అనేది ఏరోస్పేస్, రక్షణ మరియు హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యక్రమాలకు సేవలు అందించే ఒక భారతీయ ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ. ఈ సంస్థ మూడు విభాగాలు (వర్టికల్స్) — పరిశోధన మరియు అభివృద్ధి (R&D), ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, మరియు కాంపోజిట్ స్ట్రక్చర్స్‌లలో పనిచేస్తుంది. హైదరాబాద్‌లోని దీని సౌకర్యాలలో మైక్రోవేవ్ అసెంబ్లీ కోసం క్లాస్ 1 లక్ష క్లీన్ రూమ్, 40 GHz వరకు RF మరియు మైక్రోవేవ్ టెస్ట్ నిబంధనలు, ESD–నియంత్రిత అసెంబ్లీ మరియు ఇంటిగ్రేషన్ ల్యాబ్‌లు ఉన్నాయి. అలాగే ఫిలమెంట్ వైండింగ్, ఆటోక్లేవ్, లార్జ్–ఫార్మాట్ CNC టేప్ వైండింగ్, ఇండస్ట్రియల్ ఓవెన్, హైడ్రాలిక్ ప్రెస్, ప్రిప్రెగ్, రేడియోలాజికల్ మరియు అల్ట్రాసోనిక్ టెస్టింగ్ సదుపాయాలు ఉన్న పూర్తి కాంపోజిట్ తయారీ లైన్ అందుబాటులో ఉంది. పదికి పైగా చురుకైన రక్షణ కార్యక్రమాలలో 200 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఇంజనీరింగ్ నిపుణుల బృందం ఈ సంస్థ వెనుక ఉందన్నారు.ఈ సంస్థ ఐదు వ్యూహాత్మక కొనుగోలు భాగస్వామ్యాల ద్వారా రూపుదిద్దుకుందని, DTS (ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ మరియు వైడ్‌బ్యాండ్ RF), HQPPL (మిస్సైల్ ఆధారిత RF సిస్టమ్స్ మరియు టెలిమెట్రీ), సిగ్నలిన్క్స్ టెక్సిస్టమ్స్ (FPGA ఆధారిత ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు పవర్ ఎలక్ట్రానిక్స్), రెయిన్‌బో అడ్వాన్స్‌డ్ కాంపోజిట్స్ (అబ్లేటివ్ మరియు FRP మిస్సైల్ భాగాలు) మరియు ఏరోస్పేస్ అడ్వాన్స్‌డ్ కాంపోజిట్స్ (భారీ కాంపోజిట్ స్ట్రక్చర్స్ మరియు థర్మల్ ప్రొటెక్షన్). వీటన్నింటినీ ఒకే డిజైన్, అర్హత మరియు ఉత్పత్తి ప్లాట్‌ఫామ్‌గా అనుసంధానించారు.అలాగే, RADPL సంస్థ 'పెరిడాట్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్' తో కలిసి MALE–300 ప్రోగ్రామ్ కోసం జాయింట్ వెంచర్‌ను ప్రకటించింది. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించే MALE–క్లాస్ ISR అన్‌మ్యాన్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ (డ్రోన్). ఇది 300 కిలోల మోడ్యులర్ పేలోడ్ సామర్థ్యం, 30 గంటల ఓర్పు (Endurance), 30,000 అడుగుల ఎత్తు వరకు ఎగిరే సామర్థ్యంతో పాటు డిజైన్ IP పై పూర్తి భారతీయ యాజమాన్యాన్ని కలిగి ఉంటుందన్నారు.RADPL మేనేజింగ్ డైరెక్టర్ లిఖిత్ రెడ్డి పొంగులేటి మాట్లాడుతూ: "డాక్టర్ సతీష్ రెడ్డి గారి



సందేశమే మా భవిష్యత్తు మార్గదర్శకం అన్నారు. RF, టెలిమెట్రీ, ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు కాంపోజిట్స్‌లో రుజువైన మా స్వదేశీ సామర్థ్యాన్ని మరింత విస్తరించి, మన రక్షణ రంగం విశ్వసించే స్థాయి ఉత్పత్తికి చేర్చడం, అలాగే అంతర్జాతీయ ఎగుమతి మార్కెట్లలోకి తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. తమ రాఘవ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక సాంకేతిక మరియు తయారీ సంస్థ. ఇది క్లిష్టమైన రక్షణ మరియు హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రోగ్రామ్‌ల కోసం మిషన్–క్రిటికల్ RF మరియు మైక్రోవేవ్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ఉత్పత్తులు, ఎయిర్‌బోర్న్ ఎలక్ట్రానిక్స్, ఎంబెడెడ్ & పవర్–ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ మరియు ఏరోస్పేస్ కాంపోజిట్ స్ట్రక్చర్ల రూపకల్పన, అభివృద్ధి , ఉత్పత్తిలో నిమగ్నమై ఉందన్నారు.

# వైఎస్సార్ ఆశయాల సాధనకు కృషి చేస్తాం: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



- **బ్రాహ్మణవెల్లెంలలో వైఎస్సార్ 17వ వర్ధంతి కార్యక్రమాలు**
- **భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, వైఎస్సార్ అభిమానులు**



**బ్రాహ్మణవెల్లెంల, నల్గొండ, వెలుతురు, సెప్టెంబర్ 2:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంలలో ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ స్వగ్రామమైన బ్రాహ్మణవెల్లెంలలో ఆయన విగ్రహానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, "నాయకుడు అంటే ఎలా ఉండాలి, పేద ప్రజలకు ఎలా అండగా నిలవాలి అనే స్ఫూర్తిని దేశానికి అందించిన నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి" అని అన్నారు.కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేద ప్రజలు వైద్యం పొందుతున్నారంటే అందుకు వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాలే ప్రధాన కారణమని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. పేదలు, రైతుల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన అనేక పథకాలు దేశ చరిత్రలోనే ప్రత్యేకమైనవని అన్నారు.నల్గొండ ప్రాంతాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన కరువు, ఫ్లోరైడ్ సమస్యల పరిష్కారానికి ఉదయ సముద్రం ప్రాజెక్టును తీసుకొచ్చిన ఘనత కూడా వైఎస్సార్‌కే దక్కుతుందని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించామని చెప్పారు."వైఎస్సార్ ఆశయాల సాధన కోసం నిరంతరం పనిచేస్తాం. మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడిగా వైఎస్సార్ ఎలా నిలిచారో, మేము కూడా అదే నిబద్ధతతో ఇప్పటికీ పనిచేస్తున్నాం" అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఇతర పార్టీల నాయకులను పార్టీలోకి ఆహ్వానించడం మంచిదేనని, అయితే "మా ఇంట్లోకి వచ్చి మమ్మల్నే బయటకు పంపిస్తామంటే మాత్రం ఊరుకోం" అని రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. రాబోయేది రాజశేఖర్‌రెడ్డి యుగమే. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరిగితే వారి తరఫున రాజగోపాల్‌రెడ్డి పోరాడుతాడు" అని ఆయన అన్నారు.రాహుల్‌గాంధీ నాయకత్వంలో నల్గొండ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తరలివచ్చారు.



# శంకర్ పల్లిలో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి

- చౌరస్తాలో వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకుల పూలమాలలు
- పేదల గుండెల్లో రాజన్న స్మృతులు చిరస్థాయి
- కాంగ్రెస్ శ్రేణులు

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 2 :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను శంకర్ పల్లి మునిసిపల్, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శంకర్ పల్లి చౌరస్తా వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన ప్రజాసేవలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ




ఇళ్లు వంటి విప్లవాత్మక పథకాలతో ఆయన పేదల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

**హాజరైన ప్రముఖులు:**

ఈ నివాళులర్పించిన వారిలో డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (వైస్ ప్రెసిడెంట్, స్థానిక కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ పరిధిలోని మరియు మండల పరిధి లోని సర్పంచులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ డైరెక్టర్, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు , పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఎల్లమ్మతండాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి17వ వర్ధంతి వేడుకలు

- స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలి
- కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమహిళా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 02:**

మంచాల మండలం స్వర్గీయ ము ఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతి సంద ర్భంగాఎల్లమ్మ తండాలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండెమోని జ యమ్మ మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు ఈకార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎడ్మనరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకా లు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్పముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామానికి వెళ్లిన ఇప్పటికీ వైయ స్ రాజశేఖర్ రెడ్డి గారిని గుర్తు చేసుకుంటారు అన్నారు పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు మ హిళలకు పావుల వడ్డీకి రుణాలు రైతుల వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇండ్లు లేని పేద ప్రజ ల కోసం ఇందిరమ్మ ఇండ్లు పేద విద్యార్థులు పైచదువులు చదువుకోవడానికి రియంబర్స్మెంట్ పథకం రైతుల సాగునీరు కోసం జలయజ్ఞం పేరు పథకంతో ప్రాజెక్టుల నిర్మాణం అత్యవసర వై ద్య సేవల కోసం108 వాహనాలు 104 వాహనాలు ఇంకెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇప్పటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల




అధ్యక్షుడు గుండెమోని మల్లేష్ ముదిరాజ్ మంచాల వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ జెనిగే వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచ్ సపవట్ శ్రీధర్ నాయక్ ఎల్లమ్మతండా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పెద్దఎత్తు న పాల్గొన్నారు అనంతరం లింగంపల్లి గ్రామంలో గ్రామసర్పంచ్ అమ్మనబోలు సంజీవ రెడ్డి ఉప సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ వా ర్డు సభ్యులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- తెలంగాణలో జనసేనకు పెరుగుతున్న ఆదరణ.. పవన్ ఆశయాలే పార్టీకి బలం: ప్రేమకుమార్

**కూకట్ పల్లి సెప్టెంబర్ 2 వెలుతురు:**

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్‌లోని పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యుడు, కూకట్‌పల్లి నియోజకవర్గం కంటెస్టెంటడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ఆధ్వర్యంలో జనసైనికుల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గోపాల్‌నగర్‌లో



యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ప్రేమకుమార్ పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, జనసైనికుల సమక్షం లో కేక్ కట్ చేశారు. అనంతరం ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు రాత్రి నుంచే వివిధ సేవా కార్యక్రమాలు, జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ పాలనా విధానం, ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాం తాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయని అన్నారు. తెలంగాణలో జనసేన పార్టీ క్రమంగా బలపడుతోందని, పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులవుతున్న వివిధ పార్టీలకు చెందిన చిన్న, పెద్ద నాయకులు జనసేన వైపు చూస్తున్నారని ప్రేమకుమార్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోస్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి17వ వర్ధంతి వేడుకలు

- పేద ప్రజల కోసం ఎన్నోసంక్షేమ పథకాలు పెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన ముఖ్యమంత్రి వైయస్సార్
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ (మామ)

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 02:**

ఇబ్రహీంపట్నం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి17వ వర్ధంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీం పట్నం మండల అధ్యక్షుడు రవణమోని లింగం ముదిరాజ్ ఆధ్వ ర్యంలోఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చిన కాంగ్రెస్ పార్టీనాయకులు వైఎస్ఆర్ అభిమానులు కార్యకర్తలు ఈకార్యక్రమానికి ముఖ్య అ తిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనలో పేద ప్రజల కోసం ఏ గ్రామంలో ఏతండాలో వెళ్లిన పూరిగుడిసె ఉండ కూడదు అనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిపేదవాడికికుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించిన గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేద ప్రజలకు వైద్యం వికటించి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న పేద ప్రజల కోసం ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకోవడానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథ కం ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో దేవుడయ్యాడు అలాగే పేద కుటుంబాల విద్యార్థులు పైచదువులు ప్రవేశపెట్టి పేద కుటుంబాల విద్యార్థులు పైచదువులు చదువుకో వడానికి అవకాశం కల్పించాడు రైతుల వ్యవ సాయం కోసం ఉచిత విద్యుత్ లక్ష రూపాయల రుణమాఫీ అత్యవసర వైద్యసేవల కోసం108 వాహనాలు డ్వాక్రా మహిళా సంఘాలకు పా వ లా వడ్డీకి రుణాలు



ఇంకాఎన్నో సంక్షేమ పథకా లు ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పాండురంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజక వర్గం నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ఇబ్రహీంపట్నం మండలం వైయస్సార్ నాయకుడు పోకల్ కార్ హరినారాయణజి యాచారం మండలం వై య స్సార్ నాయకుడు పంది జయరాజ్ కాంగ్రెస్ పార్టీనాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరా జ్ తాళ్ల కృష్ణ గౌడ్ మైనార్టీ నాయకుడు మహ మ్మద్ అష్రఫ్ ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో అష్ట మహాకాళి హోమాలు

- ఆలయ చైర్మన్ ఎర్రవల్లి మాధవరెడ్డి..

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 2 :**

శంకరపల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడెం గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో అష్ట మహాకాళి హోమాలు ఈనెల 6,7,8 తేదీలలో మూడు రోజుల పాటు అమిత్ స్వామీజీ ఆధ్వర్యంలో జరపబడుతాయని ఆలయ చైర్మన్ మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 120 సంవత్సరాలకు ఒకసారి జరిగే అరుదైన మహా హోమమని, భక్తులు అధిక సంఖ్యలో హోమంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని చైర్మన్ కోరారు.



# కేఎస్ రత్నంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నేత బండమీది వెంకటేష్

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 2 :**

చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు బండమీది వెంకటేష్ హాజరై కేఎస్ రత్నంకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కేఎస్ రత్నం ప్రజా జీవితంలో మరింత చురుకుగా కొనసాగుతూ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని బండమీది వెంకటేష్ కోరుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేఎస్ రత్నంకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ హామీల ఉల్లంఘన పై టిఆర్ఎస్ భారీ నిరసన

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 2 :**

తెలంగాణాలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 వాగ్దానాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందంటూ బీఆర్ఎస్ శ్రేణులు మున్సిపల్లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టాయి. కాంగ్రెస్ పాలన అంతా మోసపూరితంగా సాగుతోందని ఆరోపిస్తూ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం మున్సిపల్లోని ఇంద్రారెడ్డి కూడలి వేదికగా గులాబీ దళం ఈ ఆందోళన నిర్వహించింది. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా సాగనున్న వినూత్న నిరసనల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 వాగ్దానాలను, ప్రజలకు చేసిన మోసాలను ఎండగడుతూ 420 అడుగుల భారీ ఫ్లెక్సీ బ్యానర్ను ప్రదర్శించారు. అలాగే ప్రజలకు ఇంకా బాకీ ఉన్న హామీలను గుర్తు చేస్తూ రూపొందించిన కాంగ్రెస్ బాకీ కార్డులను చౌరస్తాలో ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆ కార్డులను వాహనదారులకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వరకు కాంగ్రెస్ను వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా నిరుద్యోగభృతి, రైతు



భరోసా, మహిళలకు మహాలక్ష్మి వంటి కీలక పథకాలను అటకెక్కించిందని నాయకులు మండిపడ్డారు. ఈ మేర ప్రభుత్వంపై విఫల్యాల చార్జిషీట్ను విడుదల చేశారు. ఈ నిరసన ధర్నా, ర్యాలీతో శంకర్పల్లి ఇంద్రారెడ్డి చౌరస్తా గులాబీ మయంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు క్షేత్రస్థాయిలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి, చిననర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాణిక్ రెడ్డి, సర్పంచులు రాఘవేందర్ రెడ్డి, ఎరుకలి శేఖర్, ఉపసర్పంచ్ సీతారాంరెడ్డి, కౌన్సిలర్ ప్రశాంత్,




మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, మాజీ సర్పంచులు శ్రీధర్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసుదేవ్ కన్నా, ఇంద్రసేనారెడ్డి, మహేందర్ రెడ్డి, విజయ్ కుమార్, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, సయ్యద్ ఫహీమ్, అశోక్ గౌడ్, మల్లారెడ్డి, మహేశ్, మల్లి, నవీన్ రెడ్డి, సత్యానారాయణ, మల్లేశం, వెంక ట్రాం, బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయ కులు, మైనారిటీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ప్రజల అవసరాలే ప్రాధాన్యం.. వికసిత్ గ్రామ ప్రణాళికకు శ్రీకారం

- శంకర్‌పల్లి మండలంలో గ్రామసభ సమావేశం
- అభివృద్ధి పనుల ఎంపికలో ప్రజల భాగస్వామ్యం కీలకం
- ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్
- ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టాలి

**శంకర్‌పల్లి, వెలుతురు సెప్టెంబర్ 2 :**

గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులను పరిగణనలోకి తీసుకుని వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక రూపొందించాలని శంకర్‌పల్లి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. మండల పరిధిలోని పిల్లిగుండ్ల, గోపులారం గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభ సమావేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామాల్లో మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, సాగునీటి వంటి రంగాల్లో ఉన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను ఎంపిక చేయాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళిక రూపొందించడం ద్వారా ప్రభుత్వ నిధులను సమర్థ




వంతంగా వినియోగించుకోవచ్చన్నారు. నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, భవిష్యత్‌లో నీటి కొరతను నివారించేందు కు ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రవీణ్‌కుమార్ సూచించారు. వర్షపు నీటిని వృథా కాకుండా గ్రామస్థాయిలో సంరక్షించాలని, జలసిరి పథకంలో పంట కుంటల నిర్మాణానికి రైతులు ముందుకు రావాలని కోరారు. పంట కుంటల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేయడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు, సాగునీటి లభ్యతకు ప్రయోజ నం కలుగుతుందని వివరించారు.గ్రామాభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికా రులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి లక్ష్యాలను సాధించగలమన్నారు. గ్రామసభల్లో ప్రజలు తమ సమస్య లను తెలియజేసి అభివృద్ధి పనుల ఎంపికలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో సర్పంచులు స్వాతి కాంత్‌రెడ్డి, టీ. రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యద ర్శులు ఉమ, అమృత, టెక్నికల్ అసిస్టెంట్ యాదయ్య, ఉపస ర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



# కేజీబీవీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్



- గర్భాశయ క్యాన్సర్ నివారణకు టీకా రక్షణ కవచం
- స్పెషల్ ఆఫీసర్ కే. మధురవాణి

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 2 :**

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) పాఠశాల మరియు కళాశాలలో బుధవారం 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల ప్రత్యేక అధికారిణి (ఎస్ఓ) కే. మధురవాణి పర్యవేక్షణలో ఈ హెల్త్ క్యాంప్ జరిగింది.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి కే. మధురవాణి మాట్లాడుతూ, బాలికల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) మహమ్మారిని ప్రాథమిక దశలోనే అడ్డుకునేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి బాలికా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉన్నత చదువులు, ఆశయాలు సాధించగలరని, అందుకే ప్రభుత్వం ఈ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ఆమె తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ.. 14 ఏళ్ల వయసులో ఈ టీకా ఇవ్వడం వల్ల శరీరంలో క్యాన్సర్‌కు వ్యతిరేకంగా బలమైన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. మూఢనమ్మకాలను పక్కనబెట్టి అర్హులైన ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థినులకు టీకాలు వేశారు. ఈ వైద్య శిబిరంలో నర్స్ జానకి, ఆశా వర్కర్ వెంకటమ్మ, కేజీబీవీ ఏఎన్ఎం కరుణ మరియు పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల
# ఘనంగా నిర్వహించిన జనసేన పార్టీ

- **చౌటుప్పల్‌లో వృద్ధులకు 80 చేతి కర్రలు, స్టాండ్ల పంపిణీ**



**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 02:**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు ఆముదాల పరమేశ్ ఆధ్వర్యంలో జయశ్రీ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు 80 చేతి కర్రలు మరియు స్టాండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా జనసేన పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ మేకల సతీష్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం శ్రీ మేకల సతీష్ రెడ్డి గారు, ఆముదాల పరమేశ్ గారు మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ గారి ప్రజాసేవ, సమాజ సేవ పట్ల ఉన్న నిబద్ధతను కొనియాడారు. పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను కేవలం వేడుకలకు పరిమితం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.తదుపరి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం వృద్ధులకు 80 చేతి కర్రలు, స్టాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు సేవా కార్యక్రమం నిర్వహించిన జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీక ప్రవీణ్ కుమార్,పల్చం శ్రీకాంత్, బొల్లం మల్లేశ్, పెద్దగొని లింగస్వామి, ప్రశాంత్, బద్రి రాజు, కునూరు శ్రీకాంత్ సంజయ్, కృష్ణ రెడ్డి,సుల్తాన్ రాజు.రమణబాబు, నిఖిల్,తేజ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయపల్లి అక్కమ్మ మరణం, వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- **సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి**

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 02:**

గ్రామం కొమ్మాయిగూడెం వాస్తవ్యులు యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ బోయపల్లి నిఖిల్ సాయి నానమ్మ, బోయపల్లి బిక్షపతి తల్లి బోయపల్లి అక్కమ్మ పరమపదించారు. అని విషయం తెలుసుకున్న కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి , అక్కమ్మ భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించి, 5000 /- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తీర్పాల ఐలయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలగోని గణేష్ ,మాజీ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోపగొని సహదేవ్ , వార్డు సభ్యులు అంబాల అశోక్, వీరమల్ల



లింగస్వామి, గోపగొని వీరస్వామి, బలగోని స్వామి, పొలగొని నరసింహ, గోపగోని క్రిష్ణ, ఎర్ర మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

## బుర్ర చంద్రయ్య మృతి
# వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి**

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 02:**

కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యులు బుర్ర శ్రీజ, శ్రీశైలంపెద నాన్న బుర్ర చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి వారి కుటుంబాన్ని ఓదార్చి 5000 రూపాయల ఆర్థిక సాయం చేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి ఉప సర్పంచ్ ఉపసర్పంచ్ తిరుపల ఐలయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మోటె మారయ్య 1వ వార్డ్ సభ్యులు అంబాల అశోక్, గోపగొని సహదేవ, బాలగోని గణేష్, బాలగోని శంకర్, బాలగోని స్వామి, గోపగొని వీరస్వామి



తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్బాల్ రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైన మేఘన

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 02:**

రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీకి చౌటుప్పల్ మండలం మల్కాపురం లోని పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని యు. మేఘన ఎంపికయ్యారు. నల్లగొండ జిల్లా చర్లపల్లి లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్బాల్ గర్ల్స్ జూనియర్ అసోసియేషన్ వారు నిర్వహించిన జూనియర్ బాలికలు అండర్ 17 ఎంపిక పోటీలో యు. మేఘన (పదవ తరగతి విద్యార్థి) క్రీడా ప్రతిభ కనబరిచి ఎంపికైంది. సెప్టెంబర్ 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు నిజామాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఈ విద్యార్థిని ఉమ్మడి నల్గొండ జిల్లా తరపున పాల్గొననున్నారు. విద్యార్థిని మేఘనను మల్కాపూర్ సర్పంచ్ నిరంజన్ గౌడ్, ఉపసర్పంచ్ నరసింహ, ఎంఈవో గురువా రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శోభ, పాఠశాల ఫిజికల్



డైరెక్టర్ భావన, ఇతర ఉపాధ్యాయ బృందము అభినందించారు. మరియు గ్రామ సర్పంచి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తామని తెలిపారు.



## 1,000 రోజుల
# పాలనపై బీఆర్ఎస్ నిరసన

**మునుగోడు, సెప్టెంబర్ 2 (వెలుతురు):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు



మేరకు బుధ వారం మునుగోడులో భారీ ర్యాలీ, నిరసన చేపట్టారు. జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. 'కాంగ్రెస్ మోసాల జాబితా'తో రూపొందించిన బ్యానర్‌ను ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. పదవుల కోసం ఢిల్లీ చుట్టూ తిరగడం తప్ప రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధిపై పాలకులు శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, దివ్యాంగులకు రూ.4 వేల పింఛన్, రైతులకు ఏటా రూ.15 వేల పెట్టుబడి సాయం, రైతు కూలీలకు రూ.12 వేల సాయం, వరికి రూ.500 బోనస్ తదితర హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మునుగోడును మున్సిపాలిటీ గా మార్చడం, చండూరులో వంద పడకల ఆసుపత్రి, నాంపల్లిలో బస్టాం డ్, కళాశాలల ఏర్పాటు వంటి హామీలను నెరవేర్చాలన్నారు. హామీలు అమలయ్యే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.




**సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి:**

**...బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి.**

నియోజకవర్గంలో మండలానికో ఎమ్మెల్యే అన్నట్లుగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ప్రజల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా...!!?

- **కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రభుత్వ విప్ , స్థానిక ఎమ్మెల్యే బీర్ల కు బి ఆర్ ఎస్ సీనియర్ నేత గొంగిడి మహేందర్ రెడ్డి సవాల్..**
- **యాదగిరిగుట్టకు ఒక్క రూపాయి నిధులు కేటాయించినట్లు నిరూపిస్తారా ?**
- **యాదాద్రి పేరును తీసివేసి తిరిగి యాదగిరిగుట్ట గా మార్చారు..**
- **ఈ ఒక్కటి తప్ప మీరు చేసింది ఏమిటి ?**
- **యాదగిరిగుట్టను ప్రపంచ స్థాయి క్షేత్రంగా నిర్మించిన ఘనత కెసిఆర్ దే...**
- **తమ ప్రభుత్వ హయాంలో ఆలేరు నియోజకవర్గం లో భారీ ఎత్తున అభివృద్ధి...**
- **గ్రామపంచాయతీ భవనాలు, అన్ని ప్రాంతాలకు డబుల్ రోడ్లు , చెక్ డ్యాములు తదితర అనేక అభివృద్ధి పనులు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దే...**
- **మీ హయాంలో ఒక్క డబుల్ రోడ్డు నిర్మాణానికి అయినా నిధులు కేటాయించారా ? అంటూ సవాలు విసిరిన గొంగిడి మహేందర్ రెడ్డి**
- **తాము శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులకు తిరిగి మీరెలా శంకుస్థాపనలు చేస్తారంటూ గొంగిడి ప్రశ్న ..!!**
- **తమ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులకు ప్రస్తుతం పనులు జరుగుతుండగా... వాటికి సైతం మళ్లీ శంకుస్థాపనలా?**
- **అన్ని ఆధారాలు, లెక్కలతో ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా... ఆలేరు అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా ? అంటూ గొంగిడి మహేందర్ రెడ్డి సవాల్ ...**

**యాదగిరిగుట్ట , సెప్టెంబర్ 02 , ( వెలుతురు )**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి యాదగిరిగుట్ట దేవస్థానానికి ఒక్క రూపాయి నిధులు కూడా ఇవ్వలేదని, ఒకవేళ ఇచ్చినట్టు నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాలనుంచి తప్పుకుంటానని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి సవాల్ చేశారు. బుధవారం ఆయన ఆలేరులో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై ఒకింత హాట్ హాట్ కామెంట్స్ చేశారు . స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారు అంటూ గొంగిడి మహేందర్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. యాదగిరిగుట్టను ప్రపంచస్థాయి క్షేత్రంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ సీఎం , బి ఆర్ ఎస్ అధినేత కేసిఆర్ కే దక్కుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి యాదగిరిగుట్ట ను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి నాలుగు సార్లు వచ్చినప్పటికీ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఇది దారుణం అని అన్నారు. వారు చేసిందల్లా ఒక్క యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చారని, ఇందులో పెద్ద విశేషం ఏముందని ఆయన అన్నారు. యాదాద్రి అనే పేరు కేవలం కొండపైన వరకే ఉంటుందని కింద ఎలాగో యాదగిరిగుట్ట అనే ఉంటుంది కదా అని అన్నారు. గిరి ప్రదక్షిణ కు పెద్ద ఎత్తున పేరు తీసుకువచ్చామని వారు చెప్పుకుంటున్నారని అన్నారు. యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణ అనేది భక్తులు అనేక సంవత్సరాలుగా చేస్తున్నారని, ఇందులో వారి గొప్పదనం ఏమీ లేదని అన్నారు. యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చారని, ఈ ఒక్కటి తప్ప వారు చేసింది ఏమీ లేదని అన్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఒక్క రూపాయి కేటాయించినట్లు నిరూపించినా తాను శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకునేందుకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు. ఆలేరు అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తరచుగా తమపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆలేరు అభివృద్ధి పై తాను అన్ని ఆధారాలతో, లెక్కలతో ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని బహిరంగ చర్చకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సిద్ధమా ? అని సవాలు విసిరారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక గ్రామపంచాయతీలకు సొంత భవనాలు నిర్మించామని తెలిపారు. నియోజకవర్గంలో భారీ ఎత్తున చెక్ డ్యాములు నిర్మించామని అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో డయాలసిస్ ఆస్పత్రిని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కుతుందని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఒక్క డబుల్ రోడ్డు నిర్మాణానికి అయినా నిధులు కేటాయించారా ? అని ప్రశ్నించారు . తాము శంకుస్థాపన చేసిన రోడ్లకే తిరిగి ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తిరిగి శంకుస్థాపనలు చేయడం ఎంతవరకు సమంజసం ? అని ఆయన ప్రశ్నించారు . తమ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనలు జరిగి పనులు జరుగుతున్న అభివృద్ధి పనులకు తిరిగి మళ్లీ ఆయన శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందంటూ ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి అంతా తమ హయాంలోనే జరిగిందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ద్వారానే గోదావరి జలాలు ఆలేరు నియోజకవర్గానికి సమృద్ధిగా అందుతున్నాయని అన్నారు. కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించకపోతే రాష్ట్రంలో, ఆలేరు నియోజకవర్గం లో చెరువుల్లోకి , కాల్వల్లోకి నీళ్లు ఎక్కడినుండి వచ్చేవని గొంగిడి మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల ఒక ప్రముఖ పొలిటికల్ స్ట్రాటజీ సర్వే సంస్థ నిర్వహించిన సర్వేలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం ముందంజలో ఉన్నారని వారి రిపోర్టు లో తెలిపారని



అన్నారు . ఆ సంస్థ నిర్వహించిన సర్వేలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేరు ఏ స్థానంలో ఉందో ఆయన తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. ఆయన తరచుగా తాను బీసీ బిడ్డనని , బిసి ఎమ్మెల్యేను అని చెప్పుకోవడం తప్ప ఆలేరు నియోజకవర్గానికి, బీసీలకు చేసింది ఏమిటో చెప్పాలని అన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నేత గొంగిడి మహేందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై హాట్ హాట్ కామెంట్స్ చేయడం ఆలేరు నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒకవైపున అధికార కాంగ్రెస్ పార్టీ సంబరాలు నిర్వహించుకుంటున్న తరుణంలో 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజల సమస్యలు అలాగే ఉన్నాయని , ప్రజలకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మొదటి రోజున నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నేత గొంగిడి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై చేసిన హాట్ కామెంట్స్ చర్చనీయాంశంగా మారిపోయాయి. ఆలేరు రాజకీయాలను గొంగిడి మహేందర్ రెడ్డి హాట్ కామెంట్స్ ఒక్క సారిగా వేడెక్కించాయి అని చెప్పుకోవచ్చు. ఆలేరు నియోజకవర్గం పొలిటికల్ సర్కిల్స్ లో గొంగిడి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై స్థానిక ఎమ్మెల్యే బీర్ల పై చేసిన హాట్ కామెంట్స్ పై ఉత్కంఠతను రేకెత్తించే విధంగా జరుగుతోందని చెప్పవచ్చు.



**పుట్ట హనుమంత్ (సీనియర్ జర్నలిస్టు)**

## కూకట్ పల్లిలో
# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- **అభిమానులతో కలిసి కేక్ కట్ చేసిన ఎంపీ ఈటల రాజేందర్..**

**కూకట్ పల్లి సెప్టెంబర్ 2 వెలుతురు:**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కూకట్ పల్లిలో ఘనంగా నిర్వహించారు. కేపీహెచ్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు.పవన్ కళ్యాణ్ అభిమానుల ఆహ్వానం మేరకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కేపీహెచ్‌బీకి చెందిన ప్రీతం రెడ్డి తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఎంపీ ఈటల రాజేందర్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినీ రంగంలోనే కాకుండా ప్రజా జీవితంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజా సేవకు అంకితమైన




నాయకుడిగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పవన్ కళ్యాణ్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజా సేవలో మరింత విజయవంతంగా కొనసాగాలని ఈటల రాజేందర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న అభిమానులు పవన్ కళ్యాణ్ సేవా కార్యక్రమాలను కొనియాడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్‌తో పాటు అభిమానులు ఉత్సాహంగా వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, స్థానిక నాయకులు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్సార్ వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ పలకల పంపిణీ

**నూతనకల్ సెప్టెంబర్ 2 (వెలుతురు )**

నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా బుధవారం నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల లోని 40 మంది విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదవాలని ఫీజు రీయెంబర్స్మెంట్ పథకాన్ని తెచ్చిన నాయకుడని, ఎస్సారెస్పీ కాలువలు తెచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహనీయుడని వారికీ ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు




గుగులోతు రవీ,వీరబొయిన వెంకన్న, బొల్క మల్లయ్య,సురుగు రమేష్,ఉప్పుల నాగరాజు యువజన కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పుల లింగరాజు, గంగయ్య యాదవ్, అంగన్వాడి టీచర్లు ,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

- జహీరాబాద్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో భారీ ధర్నా
- 420 హామీల పేరుతో 100 అడుగుల భారీ బ్యానర్ ప్రదర్శన

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబరు 02:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం భారీ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ హాజరై ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.ఈ సందర్భంగా 'కాంగ్రెస్ 420 హామీలు.. మోసపూరిత హామీలు' అంటూ సుమారు 100 అడుగుల భారీ బ్యానర్‌ను ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

**హామీలు అమలు చేయాలి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం సరికాదని అన్నారు.

**ప్రజల పక్షాన బీఆర్ఎస్:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు.ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారీ బ్యానర్ ప్రదర్శనతో పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

**ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు :**



ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, తంజిం, సీనియర్ నాయకులు నామా రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షుడు యాకూబ్, జహీరాబాద్, కోహీర్ కౌన్సిలర్లు బొగ్గుల సంగమేశ్వర్, నరసింహరెడ్డి, సురేష్, ఖలీమ్‌తో పాటు పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### అణచివేతకు భయపడం..
# ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడతాం

- ప్రతిపక్ష గొంతును అణచివేస్తే ఊరుకోం...
- కాంగ్రెస్ తీరుపై నౌబాద్ జగన్నాథ్ ఆగ్రహం....

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబరు 02:** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచందర్‌రావు అరెస్టును బీజేపీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్ తీవ్రంగా ఖండించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రాజకీయ పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడి నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్తున్న రామచందర్‌రావును పోలీసులు హౌస్ అరెస్టు చేసి, అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలించడం అప్రజాస్వామిక చర్య అని జగన్నాథ్ ఆరోపించారు. వారం రోజుల్లోనే రెండోసారి రాష్ట్ర అధ్యక్షుడిని హౌస్ అరెస్టు చేయడం ప్రతిపక్ష హక్కులపై దాడిగా పేర్కొన్నారు.దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. అరెస్టులు, హౌస్ అరెస్టులు, పోలీసు నిర్బంధాల ద్వారా ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

**బీజేపీ వెనక్కి తగ్గదు:**

ప్రశ్నించే గొంతులను అణచివేయాలని ప్రయత్నించినా బీజేపీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని జగన్నాథ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార మదంతో వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను విస్మరిస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా బీజేపీ 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బలమైన రాజకీయ శక్తి అని, పార్టీకి కార్యకర్తల బలం ఉందని పేర్కొన్నారు.అయితే బీజేపీ కక్ష సాధింపు రాజకీయాలను నమ్మదని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీగా వ్యవహరిస్తుందని తెలిపారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించుకోవాలే తప్ప దాడులు, బెదిరింపులు, నిర్బంధాలకు పాల్పడటం సమర్థనీయం కాదన్నారు.



**సీఎంను ప్రశ్నించిన జగన్నాథ్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి జగన్నాథ్ పలు ప్రశ్నలు సంధించారు. రాజకీయ పార్టీల కార్యాలయాలు, నాయకులపై దాడులు చేయడం ప్రభుత్వ విధానమా? అని నిలదీశారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీజేపీ నాయకుల అరెస్టులు, పార్టీ కార్యాలయాలపై దాడులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలను నిలిపివేయాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అరెస్టులు, హౌస్ అరెస్టులు, దాడులతో నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరని స్పష్టం చేశారు. "ప్రారంభం మీరు చేశారు.. ముగింపు మేము చేస్తాం.. ఖబడ్దార్ కాంగ్రెస్" అంటూ నౌబాద్ జగన్నాథ్ హెచ్చరించారు. ప్రతిపక్ష గొంతును అణచివేయాలని చూస్తే ప్రజల పక్షాన మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని తెలిపారు.

### ప్రశాంత వాతావరణంలో
# గణేష్ నిమజ్జనం నిర్వహించాలి

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశం

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 02:** వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా నగరంలోని కొత్తపల్లి గణేష్ నిమజ్జన స్థలాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్ సందర్శించి, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.నిమజ్జన ప్రదేశంలో పరిశుభ్రత, తాగునీటి వసతి, విద్యుత్ వెలుగులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ ఆదేశించారు. పెద్ద సంఖ్యలో భక్తులు నిమజ్జన కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యం, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవిత చంద్రశేఖర్,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# ఆస్తి వివాదం.. పినతల్లి, సోదరిపై కత్తితో దాడి

- 18 ఏళ్ల యువకుడి అరెస్టు..వివరాలు వెల్లడించిన పట్టణ ఎస్ఐ లవకుమార్...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబరు 02:** ఆస్తి వివాదం నేపథ్యంలో పినతల్లి, సోదరిపై కత్తితో దాడి చేసిన 18 ఏళ్ల యువకుడిని జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జహీరాబాద్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ లవకుమార్ బుధవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించి ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.వారు వెల్లడించిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ భరత్‌నగర్‌కు చెందిన షబానా బేగం, ఆమె కుమార్తె హర్షనాజ్‌తో ఇమ్రాన్ కుటుంబానికి కొంతకాలంగా ఆస్తి విషయంలో వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలో మంగళవారం హర్షనాజ్‌తో ఇమ్రాన్ గొడవ పడ్డాడు. అనంతరం అదే రోజు సాయంత్రం తన స్నేహితుడితో కలిసి షబానా బేగం ఇంటికి వెళ్లి ఆమెతో, హర్షనాజ్‌తో గొడవకు దిగాడు.మాటామాటా పెరగడంతో సమీపంలోని స్క్రాప్ దుకాణం నుంచి చెరకు నరికే కత్తిని తీసుకొచ్చి షబానా బేగంపై దాడి చేశాడు. అడ్డుకోబోయిన హర్షనాజ్ పైనా కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన షబానా బేగం, హర్షనాజ్‌ను చికిత్స నిమిత్తం జహీరాబాద్‌లోని సన్‌రోహి ఆస్పత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు మహమ్మద్ ఇమ్రాన్ (18)ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ లవకుమార్ తెలిపారు.



# ఫతేనగర్ సమస్యలపై ఈటల రాజేందర్ ప్రత్యేక దృష్టి..

- ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు హామీ.. నూతన ఎం.ఎస్. స్టైయిర్‌కేస్ పరిశీలన

**కూకట్ పల్లి సెప్టెంబర్ 2 వెలుతురు:** ఫతేనగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల విజ్ఞప్తులపై స్పందించిన ఆయన.. ఫతేనగర్ ప్రధాన రహదారిపై ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఫుట్‌ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబీ) ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పలు కార్యక్రమాల్లో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించిన ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గ నాయకులతో కలిసి ఫతేనగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. గతంలో కూలిపోయిన రైల్వే బ్రిడ్జి స్టైయిర్‌కేస్ సమస్యను స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లడంతో, ప్రజల సౌకర్యార్థం నూతన ఎం.ఎస్. స్టైయిర్‌కేస్ ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన స్టైయిర్‌కేస్‌ను ఎంపీ పరిశీలించారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రజలు ఫతేనగర్ ప్రధాన రహదారిపై నెలకొన్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నిత్యం భారీగా ట్రాఫిక్ రద్దీ ఉండటంతో రోడ్డు దాటేందుకు వృద్ధులు, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అక్కడ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల విజ్ఞప్తిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**స్మశాన వాటిక సమస్యలపైనా హామీ**

ఫతేనగర్ స్మశాన వాటికలో సరైన మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కూడా స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ఎంపీ ఈటల రాజేందర్ స్పందిస్తున్న తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీజేపీ నాయకులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ బీజేపీ నాయకులు కంచి మహేందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కృష్ణగౌడ్, సతీష్ గౌడ్, నజీర్, ఉదయ్, హరిప్రసాద్ తదితరులతో పాటు కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్






**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 02:** కరీంనగర్ నగరపాలక సంస్థ 5వ డివిజన్‌లో 10 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డును నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, స్థానిక కార్పొరేటర్ గాదె రూప శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించడం జరిగింది .ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా డివిజన్లలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె.ఎ.పి. పి . చంద్ర, మున్సిపల్ అధికారులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ కోర్టులో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

- న్యాయవాదులకు రాఖీలు కట్టిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి


**ఆసిఫాబాద్ వెలుతురు సెప్టెంబర్ 02:** ఆసిఫాబాద్ కోర్టు ప్రాంగణంలో రక్షాబంధన్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శారదా దేవి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ అనూష న్యాయవాదులకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు.కోర్టు ప్రాంగణంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒకరికొకరు సోదరీ–సోదర భావంతో మెలిగినప్పుడే శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని న్యాయమూర్తులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. "నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనమందరం దేశానికి రక్ష" అనే స్ఫూర్తిని చాటుతూ వారు న్యాయవాదులకు రాఖీలు కట్టి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి సతీష్ బాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ నాయక్, న్యాయవాదులు నరహరి, చరణ్ తేజ, ఆకాష్, అంజనీ దేవి, విద్యాసాగర్ తదితరులు ఉత్సాహంగా పాల్గొని న్యాయమూర్తుల చేతుల మీదుగా రాఖీలు కట్టించుకున్నారు.





### మాజీ ముఖ్యమంత్రి
## వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 02:** రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ విశ్రాంతిభవనందు ఉమ్మడి రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ మోటే రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం చంద్రశేఖర్, కొమ్ము శేఖర్, మోటే మహేష్, నకరికంటి సుదర్శన్, మహమ్మద్ రిజ్వాన్, మీర్జా ఈనాయ తుల్లా బేగ్, మొహమ్మద్ కరీం, గొలుసుల ప్రసాద్, మేడి శంకరయ్య, మొహమ్మద్ మున్నన్, భైరబోయిన శీను పాల్గొన్నారు.



### పాపిరెడ్డినగర్‌లో
# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



- సంక్షేమానికి చిరునామా వైఎస్సార్.. చంద్రారెడ్డి

**కూకట్ పల్లి సెప్టెంబర్ 2 వెలుతురు:** మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డినగర్‌లో తెట్టెబావి ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. చంద్రారెడ్డి, సెయింట్ ఆంటోనీ స్కూల్ ప్రిన్సిపల్ జీవన్ ప్రసాద్, కె. రమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పేదలు, రైతులు, విద్యార్థుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తుచేశారు. ప్రజల కోసం ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరచిపోలేమని పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, మల్లికార్జున్, రాజేందర్, సుదర్శన్, ప్రసాద్, ప్రమోద్, ప్రభాకర్, ఆంజనేయులు, సత్య, విక్కీ, సునీల్, సులోచన తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

# నికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ చట్టం, పిఎన్ డిటి యాక్ట్ చట్ట నియమ నిబంధనలు అన్ని ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీస్ తప్పకుండా పాటించాలి




- డా.పుట్ల శ్రీనివాస్, జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్ .

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 02:**

బుధవారం రోజున కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ ఆడిటోరియంలో ప్రైవేట్ హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్స్ కు, మేనేజింగ్ డైరెక్టర్ కు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం, పి ఎన్ డి టి చట్టం, సరోగసి చట్టం , హాస్పిటల్ కు ఫైర్ సేఫ్టీ ,బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై మరియు తెలంగాణ క్యాన్సర్ పోర్టల్ పై అంబర్పేట , డబీర్పుర, మలక్పేటు, కింగ్ కోటి ఏరియా పరిధిలోని ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీస్ కు ఓరియంటేషన్ శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది.

- ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ

1. తెలంగాణ క్యాన్సర్ పోర్టల్ నమోదు ప్రక్రియ పై అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల, డయాగ్నొస్టిక్ సెంటర్స్ కు శిక్షణ అందించబడింది అని తప్పకుండా పోర్టల్ నమోదు చేయాలని సూచించారు.

2. నోటిఫై చేయబడిన వ్యాధుల నివేదికలపై సమగ్రంగా వివరించడం జరిగింది . నివేదికలు తప్పకుండా పంపియాలని సూచించారు

3. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు నియమ నిబంధనలు పాటించాలి అని సూచించారు

4. అన్ని అల్ట్రాసౌండ్ కేంద్రాలు, మరియు డయాగ్నొస్టిక్ సెంటర్స్ పిసి అండ్ పి ఎన్ డి టి చట్టంలోని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

5.తెలంగాణ క్యాన్సర్ పోర్టల్ లో నమోదు ప్రక్రియపై ప్రత్యక్ష ప్రదర్శన , నిర్వహించి పోర్టల్ పై అనుమానాలను నివృత్తి చేశారు నిర్ధారణ చేయబడిన ప్రతి క్యాన్సర్ రోగిని తెలంగాణ క్యాన్సర్ పోర్టల్ రోగివారిగా నమోదు చేసి నివేదించడం తప్పనిసరి అని తెలియజేశారు.

6. రాష్ట్రంలో క్యాన్సర్ నియంత్రణ కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రణాళిక అమలు, మరియు బలోపేతం కోసం సమగ్ర క్యాన్సర్ డేటా బేస్ నిర్వాహణ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.

7. నోటిఫై చేయవలసిన వ్యాధుల నివేదికలపై ఈ సమావేశంలో తెలియజేస్తూ , అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్స్, మరియు డయాగ్నొస్టిక్ సెంటర్స్ పరిధిలోని సంబంధిత పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు ప్రతినెల నోటిఫై చేయవలసిన వ్యాధుల నివేదికలను సమర్పించాలని సూచించారు.

8. వ్యాధుల వ్యాప్తి (out break) అనుమానం వచ్చిన లేదా నిర్ధారణ అయిన, నెలవారి నివేదిక కోసం వేచి ఉండకుండా వెంటనే ఆరోగ్యశాఖ అధికారులకు సమాచార అందించాలని సూచించారు.

7. ప్రతి హెల్త్ ఫెసిలిటీ వ్యాధుల నివేదికల సమర్పణ మరియు జిల్లా ఆరోగ్యశాఖతో సమన్వయం కోసం ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు

8. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం అమలును పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని ప్రతి హెల్త్ ఫెసిలిటీ తప్పకుండా పాటించాలని, అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు. సీఈఏ నిబంధన ప్రకారం నిర్వహించవలసిన అన్ని రికార్డులు రిజిస్టర్లు, మరియు పత్రాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

9. హాస్పిటల్స్ లో అగ్నిమాపక భద్రత ప్రమాణాలు, నియంత్రణ చర్యలు, రోగుల భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఫైర్ ఆఫీసర్ శ్రీ ప్రభాకర్ రెడ్డి వివరించారు .

10. పిసి & పి ఎన్ డి టిచట్టం అమలును జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, చట్టాన్ని అతిక్రమించిన , నిబంధనలు పాటించకున్నా చట్ట ప్రకారం చర్యలు తప్పవని సూచించారు.

11. ఫామ్ -F నిర్వాహణ మరియు ఆన్లైన్ డేటా 100% ఉండేలా ప్రతి హెల్త్ ఫెసిలిటీ చర్యలు తీసుకోవాలని సూచించారు.



12. వైద్య , ఆరోగ్యశాఖ అమలు చేస్తున్న రాష్ట్ర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

13. హైదరాబాద్ జిల్లాలో ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేయడంలో ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీస్ సహకారం ఎంతో అవసరమని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కోరారు.

ఈ కార్యక్రమంలో డా: శ్రీధర్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా. సాయిబాబా, డా.అనిత ,డా ఆశ్రిత రెడ్డి,డా. శ్రీకళ, డాక్టర్ కల్పనా తోరను,డా.రవికిరణ్ శర్మ , ప్రోగ్రాం ఆఫీసర్స్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు,వివిధ హెల్త్ ఫెసిలిటీస్ నుంచి వచ్చిన మెడికల్ డైరెక్టర్లు, మేనేజింగ్ డైరెక్టర్ లు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ పాల్గొన్నారు .

# ఇబ్రహీంపట్నంలో వైయస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి17వ వర్ధంతి వేడుకలు

- స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ పోకల్ కార్ హరినా రాయణజి

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 02:**



ఇబ్రహీంపట్నం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం వైయస్సార్ పోకల్ కార్ హరినారాయణజి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం చెరువుకట్ట పైన ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి వర్ధం తి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి పాలనలో ప్రజల కోసం ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక గొప్ప ముఖ్యమంత్రి స్వ ర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనిఅన్నారు ముఖ్యంగా పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు రా జీవ్ ఆరోగ్యశ్రీ 108వైద్య సేవలురైతుల కోసం ఉచిత విద్యుత్ రుణమాఫీ విద్యార్థుల కోసంఫీజు రియంబర్స్మెంట్ మహిళా సంఘాలకు పావులా వడ్డీకి రుణాలు ఇంకా ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపేదవాడి గుండెల్లో గూడుకట్టుకున్న గొప్పముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోఆనా డు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన పథకాలనే పేరు మార్చి అమలు చేస్తున్నారు తప్ప కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలు ఏమీ లేవు అని అన్నారు స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖ ర్ రెడ్డి గారి పాలనలో ముఖ్యంగా పేద విద్యార్థులకు ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు మంజూరు అయ్యేవి నేటి ప్ర భుత్వాలు ఫీజు రియంబర్స్మెంట్ డ బ్బులు చెల్లింపు ప్రతి ఏడాది సక్రమంగా చెల్లించక పోవ డంతో ప్రవేట్ కాలేజీల యాజమాన్యాలు ఫీజు డబ్బులు కట్టాలని విద్యార్థులను నానా ఇబ్బం దులకు గురి చేస్తూ పేద విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు అన్నారు ఈనాడు ప్రతిపేద విద్యార్థి ఆనాడు వైయస్సార్ గారి పాలన గురించి గుర్తు చేసుకుంటున్నారు అని అన్నారు ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రవేట్ కాలేజీలలో చ దువుకునే పేద విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా పెండింగ్ లో ఉన్న ఫీజు రియం బర్స్మెంట్ డబ్బులు వెంటనే కాలేజ్ యజమాన్యాలకు చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో యాచారం మండలం వైయస్సార్ పంది జయరాజ్ జోగు శ్రీకాంత్ మైనార్టీ నాయకుడు మ హమ్మద్ అష్రఫ్ మురళి తదితరు లు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై పోరుబాట

- బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ర్యాలీ రాస్తారోకో
- ఇది 1000 రోజుల ప్రభుత్వ పాలన కాదు. వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజాపీడన రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి)

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 02:**





ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.గారి ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వారం రోజుల పాటు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై బీఆ ర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి అంబేద్కర్ చౌరస్తావరకు 420 అడుగుల కాంగ్రెస్420 హామీల ఫ్లెక్సీతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మం చిరెడ్డి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)ని యోజకవర్గ బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలతో పెద్దఎత్తున కలిసి పాల్గొని ధర్నా నిర్వహించా రు అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేసిన మోసాలను ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అరాచ కాలను ఎండగట్టారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తో పాటు స్థానిక ఎమ్మెల్యే కారణంగా ని యోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇబ్బందులను వివరించి ప్రజాసమస్యలపై ప్ర భుత్వ వైఖరిని ప్రశ్నించారు ఈఅంశాలన్నింటినీ ప్రజలకు చేరవేసేలా ప్రసంగించారు ఈ కార్య క్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు మున్సిపాలిటీ అధ్యక్షులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో ఎస్ జిఎఫ్ మండల్ లెవెల్ స్పోర్ట్స్ గేమ్ ప్రారంభించిన

-ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభకుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 02:**



మంచాల మండలం ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో మండల్ లెవెల్ జోన్ క్రీడాలను ని ర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శో భా కుమార్ ఉపసర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ క్రీడలను ప్రారంభించారు అనంతరం తెలంగా ణ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధగోని గిరిధర్ గౌడ్ మాట్లాడుతూ ఆరుట్ల తెలంగా ణ పబ్లిక్ పాఠశాలకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తేవాలని కొనియాడారు గ్రామసర్పంచ్ శోభా మాట్లాడుతూ ప్రతివిద్యార్థి క్రమశిక్షణతో ఉండి క్రీడాలో రాణించాలని అన్నారు ఉపసర్పంచ్ నూ కం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఒక గోల్ అనేది ఉండాలి క్రీడలలో రా ణించా లి అని అన్నారు ప్రజాగళం భూపాల్ మాట్లాడుతూ మొక్కైఉండి మానై వంగునా ప్రతి విద్యార్థి నేర్చుకునే దశ ఇది మండల్ లెవెల్ క్రీడాలో రాణించి జిల్లా స్థాయికి ఎదిగి రాష్ట్రస్థాయిలో స్కూ ల్ పేరు తీసుకురావాలని సూచించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జలవర్ష రాములు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇ తర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళా మంత్రి కొండా సురేఖపై కాంగ్రెస్ చర్యలు తీసుకుంటే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు

- బీసీలకు ఒక న్యాయం ?? వేరే సామాజిక వర్గాలకు మరొక న్యాయమా.

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 02:**

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం గతంలో పలువురు మంత్రులపై వారి కుటుంబ సభ్యులపై అనేక ఆరోపణలు వచ్చాయని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఒక బీసీ మహిళా మంత్రి అయినందునే కొండా సురేఖపై కావాలని కక్షగట్టి వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి సరికాదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కొండా సురేఖ కూతురు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై అనుచితంగా మాట్లాడిన మాటలకు కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగిస్తామనడం ఎంతవరకు సబబని అన్నారు.బీసీ మహిళా మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన,బ ర్తరఫ్ చేసిన కాంగ్రెస్ పార్టీ బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని లింగం గౌడ్ హెచ్చరించారు.



# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు...

- హిమాయత్ నగర్‌లో ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేత జి .రామన్ గౌడ్,

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 02:**



దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రాష్ట్రాల పేద ప్రజల సంక్షేమం కోసం వైయస్ఆర్ అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సర్వీసులు వంటి విప్లవాత్మక పథకాలు ఎంతోమంది నిరుపేదలకు వరంగా మారాయని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎం.ఏ. నయీమ్, మహేష్, జాకీ, జైస్వాల్, అభిషేక్ రెడ్డి, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిల్ అహ్మద్, ప్రియరాజ్ జైస్వాల్, పూర్ణచందర్, జోసఫ్, కిరణ్, మోసిన్, శేఖర్, జగదీష్, సూర్య, జస్వంత్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో ఒక ప్రజా ప్రతినిధిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన పోలీస్ కానిస్టేబుల్ పై వేటు వేసిన సైబరాబాద్ సీపీ

**సైబరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 2:**

సోషల్ మీడియాలో ఒక ప్రజా ప్రతినిధి పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు గాను 2018 బ్యాచ్ కు చెందిన ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ కానిస్టేబుల్ కె. అనిల్ పై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ సస్పెన్షన్ వేటు వేశారు.ప్రస్తుతం సైబరాబాద్ CAR నుంచి ఆర్డర్ టు సర్వ్ లో భాగంగా హైదరాబాద్ CAR హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్న కె. అనిల్ సోషల్ మీడియాలో ప్రజా ప్రతినిధిని ఉద్దే శించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు అధికారుల దృష్టికి వచ్చింది.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి క్రమశిక్షణ, వృత్తిపరమైన ప్రవర్తన, గౌరవప్రదమైన వ్యవహారశైలిని పాటించాల్సి ఉంటుందని సీపీ డా. ఎం. రమేష్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాను ఉపయోగించే సమయంలో కూడా పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా, సం యమనంతో వ్యవహరించాలని సూచించారు.పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిం చేలా వ్యవహరించినందుకు గాను కె. అనిల్‌పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుం టూ సస్పెండ్ చేశారు.

# బోయపల్లి బిక్షం తల్లి మృతి చాలా బాధాకరం

- ఎస్.కె చాంద్టి ఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 02:**



కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బో యపల్లి బిక్షం తల్లి బోయపల్లి అక్కమ్మ అకాల మరణం చెందిన విష యాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్ బోయ పల్లి బిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించి అకమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. అనంతరం మాట్లా డుతూ ఉద్యమకారుల కుటుంబ స భ్యులకు అండగా ఉంటానని తెలిపి నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉపా ధ్యక్షులు బొడ్డుపల్లి. లింగయ్య, గడ్డం యాదగిరి, మురళి పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్ : ఎంపీ



- వెయ్యి రోజుల్లో అభివృద్ధి చేసి చూపించాం - ఎమ్మెల్యే మురళి నాయక్...
- అభివృద్ధి చూసి ఓర్వలేకనే అక్కసు - డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా...
- కేసముద్రంలో ఉరకలు వేస్తున్న అభివృద్ధి...
- వేం చొరవతో కనీవినీ ఎరుగని రీతిలో కేసముద్రం...
- కాంగ్రెస్ అంటే గడీల రాజ్యం కాదు ప్రజల రాజ్యం..మీరు చేయలేని అభివృద్ధిని చూసి ఓర్వలేని తనం...
- వేం అన్న కు కేసముద్రం మండల ప్రజలు రుణపడి ఉంటారు: చిలువేరు సమ్మయ్య గౌడ్

**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 02:**

అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని, రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక పేదలకు అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మానుకోట ఎంపీ బలరాంనాయక్ అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 1000 రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అవి అర్హులకు అందించినట్లు తెలిపారు. దళిత, గిరిజన, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డట్లు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను కడుతూనే, మరో పక్క ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక గత బీఆర్ఎస్ 10 ఏళ్ల కాలంలో చేయలేని అభివృద్ధిని 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో చేసి చూపించామని స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. 1000 రోజుల పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదని చెప్పారు. రూ. 60 కోట్లతో మానుకోట మునిసిపాలిటీలో అభివృద్ధి కొనసాగుతుందని, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు అనేక పనులు జరుగుతున్నాయని తెలిపారు.రూ. 7 కోట్లతో బంధం చెరువు మినీ ట్యాంక్ బండ్‌గా, రూ. 2 కోట్లతో మున్నీరు వాగు వద్ద బతుకమ్మ, వినాయక నిమజ్జన ఘాట్, రూ. 9 కోట్లతో దాశరథి స్మృతి వనం నిర్మించనున్నట్లు తెలిపారు.త్వరలో 400 ఎకరాల్లో రూ. 1000 కోట్లతో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం కానుందని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.రూ. 350 కోట్లతో జిల్లా కేంద్రానికి ఓఆర్ఆర్ రాబోతుందని స్పష్టం చేశారు.కేసముద్రంలో రూ. 500 పండగల తోట అభివృద్ధి జరుగుతుందన్నారు.

**కేసముద్రం అభివృద్ధి పై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ**

గత ప్రభుత్వంలో అభివృద్ధిని మరుగున పడేసిన నాయకులు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమాన్ని, మౌలిక వసతుల కల్పనను చూసి ఓర్వలేక లేనిపోని అబండాలు వేస్తున్నారని కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. పాలించడం చేతకాక, అభివృద్ధి చేస్తున్న వారిని వేలెత్తి చూపడం గత పాలకుల అహంకారానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. కేసముద్రం మండలంలో సుమారు రూ. 750 కోట్ల భారీ నిధులతో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు ఉరకలు వేస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే గడీల రాజ్యం కాదని, ఇది పూర్తిగా 'ప్రజల రాజ్యం' అని స్పష్టం చేశారు. నరేందర్ రెడ్డి ప్రత్యేక



చొరవతోనే కేసముద్రం నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు సమకూరాయని సమ్మయ్య గౌడ్ కొనియాడారు. "కేసముద్రం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తాగునీరు, డ్రైనేజీలు, రహదారులు, విద్య, సాగునీటి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్నాయి. మండలంలోని ప్రతి గ్రామానికి ఈ అభివృద్ధి ఫలాలు సమానంగా అందుతున్నాయి" అని తెలిపారు. నిధుల సాధనలో, సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తున్న 'వేం అన్నా'కు కేసముద్రం ప్రజలు రుణపడి ఉంటారన్నారు.కేవలం మాటలకే పరిమితం కాకుండా పనుల నాణ్యత, సమయపాలనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. "రాజకీయ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం కాదు... ఏమైనా సూచనలు, లోపాలు ఉంటే చెబితే సరిదిద్దుతాం. కేవలం విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. మాటలతో కాదు, క్షేత్రస్థాయిలో జరిగే అభివృద్ధి పనులతోనే మేము సమాధానం చెబుతాం" అని స్పష్టం చేశారు.అధికారాన్ని ప్రజా సంక్షేమానికి వినియోగించడమే కాంగ్రెస్ లక్ష్యమని, మండలంలో పెండింగ్‌లో ఉన్న మిగతా పనులను కూడా త్వరలోనే పూర్తి చేసి కేసముద్రంను మోడల్ మండలంగా తీర్చిదిద్దుతామని సమ్మయ్య గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కేసముద్రం మండల ప్రజలు వేం నరేందర్ రెడ్డి కి ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్ రుణపడి ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఝాన్సీ ఉమ, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, అర్బన్ అధ్యక్షుడు మనపురపు అంజయ్య, మండల అధ్యక్షుడు తెల్లంకొండ శ్రీనివాస్, పలువురు సుబ్బయ్య, అశోక్, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

- సంక్షేమ పథకాలతో చరిత్రలో వైయస్సార్ ది చెరగని ముద్ర.. డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి సెప్టెంబర్ 2 వెలుతురు:**

ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి కోట్లాది మంది ప్రజలకు ఆపద్బాంధవుడిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పీసీసీ సభ్యుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కేపీహెచ్‌బీ బస్‌స్టాండ్‌లో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్‌పుత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ.. వైఎస్సార్‌ను కోల్పోయి 17 ఏళ్లు గడిచినా ప్రజల హృదయాల్లో ఆయనపై ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులకు ఊతమిచ్చిన జలయజ్ఞం, అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే 108, 104 సేవలు, రైతులకు రుణమాఫీ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు వైఎస్సార్ పాలనా దక్షతకు నిదర్శనమని అన్నారు. పేదలు, రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ తీసుకున్న




నిర్ణయాలు ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయని పేర్కొన్నారు. జీవితంలోని చివరి క్షణాల వరకు ప్రజా సంక్షేమం గురించే ఆలోచించిన మహానేతగా వైఎస్సార్ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోయారని సత్యం శ్రీరంగం అన్నారు. వైఎస్సార్ ఆశయాలను, ప్రజా సంక్షేమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడంతో పాటు కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు అరవింద్‌రెడ్డి, ఖైత్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కలికోట శంకర్, సీనియర్ నాయకుడు కొప్పిశెట్టి దినేష్‌కుమార్, బీ–బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, మహిళా నాయకురాలు స్వరూప గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఫణికుమార్, జహంగీర్, బచ్చు మల్లి, కల్పన, వాణి, సుజాత, యాదగిరి, జిబిన్, పిడికిటి గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

# యువకుడు అదృశ్యం

- మోకిలా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 2 :**

ఉపాధి కోసం ఇంట్లో నుంచి వెళ్లిన ఒక యువకుడు తిరిగి రాకుండా అదృశ్యమైన సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. గోపులారం గ్రామానికి చెందిన పొడవు సాయి తేజ (23) ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. అతడు జీవనోపాధి కోసం ఓలా, ఉబర్ బైక్ నడుపుతుంటాడు.ఎప్పటిలాగే నిన్న మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో బైక్ నడిపేందుకు సాయి తేజ ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. అయితే, రాత్రి అయినా, బుధవారం ఉదయానికైనా అతడు తిరిగి ఇంటికి చేరుకోలేదు. బంధువులు, స్నేహితుల



ఇళ్లలో వెతికినప్పటికీ సాయి తేజ ఆచూకీ లభించలేదు. దీంతో ఆందోళనకు గురైన బాధితుడి తండ్రి కృష్ణ బుధవారం రోజున మోకిలా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోకిలా పోలీసులు కేసు నమోదు చేసుకొని, యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్.. బండి రమేష్..

**కూకట్ పల్లి సెప్టెంబర్ 2 వెలుతురు:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి వైఎస్సార్ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని బండి రమేష్ అన్నారు. వైఎస్సార్ చూపిన ప్రజాసేవా స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పాలన కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పేదలు, రైతులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని అన్నారు. కార్యక్రమంలో బి–బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర, కేపీహెచ్‌బీ



కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు అరవింద్‌రెడ్డి, ఖైతలాపూర్ డివిజన్ అధ్యక్షుడు కలికోట శంకర్, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు నాగార్జున, మాజీ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్‌పుత్, సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు గంధం రాజు, ఫణీంద్ర, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్"ను విజయవంతం చేయాలి




**మేడ్చల్ వెలుతురు సెప్టెంబర్ 02:**

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల చిరకాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10, 2026న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టీజీఈజేఏసీ చైర్మన్ శ్రీ బి. రవి ప్రకాష్ పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల హక్కులు, ఆర్థిక భద్రత, సంక్షేమం కోసం చేపడుతున్న ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తోంది. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లలో అసంతృప్తి మరింత పెరుగుతుందని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఐక్య ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని బి. రవి ప్రకాష్ స్పష్టం చేశారు."చలో హైదరాబాద్" కార్యక్రమ విజయవంతానికి సంబంధించి బుధవారం సెప్టెంబర్ 2న సాయంత్రం 4 గంటలకు టీఎన్‌జీఓస్ భవన్, నాంపల్లి, హైదరాబాద్‌లో సన్నాహక సమావేశం, పోస్టర్ ఆవిష్కరణ టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ చైర్మన్ శ్రీ బి. రవి ప్రకాష్ మాట్లాడుతూ, ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల కోసం ఐక్యంగా నిలబడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. "చలో హైదరాబాద్" కేవలం ఒక కార్యక్రమం కాదని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వానికి బలమైన సందేశాన్ని అందించే ఐక్య ఉద్యమమని పేర్కొన్నారు. సెప్టెంబర్ 10న హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చి "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు శ్రీ బి. రవి ప్రకాష్ విజ్ఞప్తి చేశారు.

# నగర ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక అడుగు

- రూ.620 కోట్లతో నల్గొండ 'ఎక్స్' రోడ్స్- సైదాబాద్ - ఐఎస్ సదన్ - ఓవైసీ జంక్షన్ కారిడార్ నేడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభం- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:**



హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రజలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ప్రజా పాలన ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధిలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.నల్గొండ 'ఎక్స్' రోడ్స్ నుంచి సైదాబాద్, ఐఎస్ సదన్ మీదుగా ఓవైసీ జంక్షన్ వరకు కాన్ఫ్లిక్ట్ ఫ్రీ కారిడార్‌గా అభివృద్ధి చేసిన ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు నేడు సెప్టెంబర్ 3న ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు.రూ.620 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు మొత్తం 3.23 కిలోమీటర్ల పొడవు ఉండగా, ప్రధాన వయాడక్ట్ 2.53 కిలోమీటర్లు, ఐఎస్ సదన్ జంక్షన్ నుంచి 200 మీటర్ల అప్ ర్యాంప్ నిర్మించారు. చంచల్‌గూడ, సైదాబాద్, ఐఎస్ సదన్ ప్రాంతాలను కలుపుతూ ఈ కారిడార్ నిర్మాణం జరిగింది. ఈ కారిడార్ ద్వారా నల్గొండ 'ఎక్స్' రోడ్స్ నుంచి ఓవైసీ ఆసుపత్రి వరకు సిగ్నల్ రహిత ప్రయాణం సాధ్యమవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. చంచల్‌గూడ, సైదాబాద్, ఐఎస్ సదన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రయాణ సమయం సుమారు 30 నిమిషాల వరకు ఆదా అవుతుందని, వాహనాలు నిలిచిపోయే సమయం తగ్గడం వల్ల ఇంధన వినియోగం, వాయు కాలుష్యం కూడా తగ్గుతాయని పేర్కొన్నారు.హైదరాబాద్‌ను ఆధునిక, సమర్థవంతమైన ట్రాఫిక్ వ్యవస్థ కలిగిన నగరంగా తీర్చిదిద్దడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ఫ్లైఓవర్లు, వంతెనలు, కాన్ఫ్లిక్ట్ ఫ్రీ కారిడార్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఈ నూతన కారిడార్ నగర ప్రజల ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడమే కాకుండా హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# రాహుల్ గాంధీ గారి మీద అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని గాంధీ భవన్లో మహిళా కాంగ్రెస్ నిరసన

- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 2:**

ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా గారి పిలుపు మేరకు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారి ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో బలమైన నిరసన చేపట్టాం.కేసులతో ధైర్యాన్ని అణచలేరు... బెదిరింపులతో సత్యాన్ని ఓడించలేరు! దళితుల ఆత్మగౌరవం, న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం శ్రీ రాహుల్ గాంధీ గారు నిర్భయంగా పోరాడుతున్నారు. ఆయనపై నమోదు చేసిన రాజకీయ ప్రేరేపిత అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి!

# KVR వ్యాలీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 02:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 296వ డివిజన్ దుండిగల్ పరిధిలోని KVR వ్యాలీ (KVR Valley)లో సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (CMC) నిధుల ద్వారా రూ.28 లక్షలు మంజూరు చేయించి, నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కొలన్ హన్మంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ రఫియా బేగం, డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల



సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ రెడ్డి, మహేందర్ యాదవ్, కావలి శశికుమార్, పద్మారావు, ఆలేటి శ్రీనివాస్, మల్లంపేట్ ప్రకాష్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అన్నీ రకాల సౌకర్యాలు కల్పించేందుకు శాయశక్తులా తమ వంతు కృషి చేస్తాం

- **శ్రీ హనుమాన్ దేవాలయ ట్రస్టు బోర్డు పాలకవర్గ సభ్యులు**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 02:**

ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అన్నీ రకాల సౌకర్యాలు కల్పించేందుకు శాయశక్తులా తమ వంతు కృషి చేస్తామని నాంపల్లి గూడ్స్ షెడ్ లోని శ్రీ హనుమాన్ దేవాలయ ట్రస్టు బోర్డు పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆలయానికి నూతనంగా నియమించిన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గా చల్లపల్లి శ్రీ రామచంద్రమూర్తి, సభ్యులుగా ప్రవీణ్ పిల్లే, పిల్లి గురుమూర్తి, కాటెపాగ అనిల్ బాబు, కందికంటి సంధ్యారాణి లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా



పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా సమాజంలో భక్తిభావం పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. తమను పాలకవర్గ సభ్యులుగా అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫిరోజ్ ఖాన్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్, సహాయ కమిషనర్ కృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ సురేఖ నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.



## మైనారిటీ మహిళల స్వయం ఉపాధికి చేయూత..
# 278 మందికి రూ.50 వేల ఆర్థిక సాయం

- **13 మంది తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు జనరేటర్లు, టూల్ కిట్ల పంపిణీ**
- **రంగారెడ్డి జిల్లాలో మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేసిన మంత్రి మహ్మద్ అజహరుద్దీన్**

**రంగారెడ్డి, వెలుతురు సెప్టెంబర్ 2, :**

మైనారిటీ మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మహ్మద్ అజహరుద్దీన్ గారు అన్నారు. రంగారెడ్డి జిల్లాలో బుధవారం తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (TGMFC) చైర్మన్ ★మొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్★తో కలిసి మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం, జీవనోపాధి ప్రోత్సాహకాలను మంత్రి పంపిణీ చేశారు.'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' కింద 278 మంది మైనారిటీ వితంతు మహిళలకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున మంత్రి చెక్కులను అందజేశారు. ఈ ఆర్థిక సాయం మహిళలు, వారి కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా 'మైనారిటీ కమ్యూనిటీకి తుర్క కాశా పునరావాసం' పథకం కింద 13 మంది తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు ఒక్కొక్కటి రూ.60,000 విలువైన జనరేటర్, టూల్ కిట్లను మంత్రి పంపిణీ చేశారు. వీటి ద్వారా వారు స్వయం ఉపాధి పొందడంతో పాటు తమ జీవనోపాధిని మరింత మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ, విస్తృతమైన, వైవిధ్యభరితమైన పారిశ్రామిక ప్రాంతాలు ఉండటం వల్ల రంగారెడ్డి జిల్లా దేశంలోని అత్యంత సంపన్న జిల్లాల్లో ఒకటిగా ఎదిగిందన్నారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు.రంగారెడ్డి జిల్లాలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళలు తమ పనిలో ఎంతో సమర్థులని, వారికి బలమైన వృత్తిపరమైన విలువలు ఉంటాయని అన్నారు. మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లు, జనరేటర్లు, టూల్ కిట్లు, ఇతర సంక్షేమ పథకాలను మహిళలు పూర్తిస్థాయిలో వినియోగించుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు.ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు మైనారిటీ మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, మైనారిటీల సంక్షేమంపై ఆయనకు ఎంతో ఆందోళన, చిత్తశుద్ధి ఉందని మంత్రి తెలిపారు.మదీనా బస్సు అగ్నిప్రమాద ఘటన జరిగిన వెంటనే బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు ముఖ్యమంత్రి నిమిషాల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవడం మైనారిటీల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.అదేవిధంగా హజ్ ఏర్పాట్లకు సంబంధించిన పనుల కోసం ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు రూ.7 కోట్లు మంజూరు చేయడం, మైనారిటీ కమ్యూనిటీ అవసరాలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత జ్ఞాపకాన్ని పంచుకున్న మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, కుట్టు మిషన్లతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు. తాను చిన్నతనంలో ఉన్నప్పుడు తన తల్లి తనకు దుస్తులు కుట్టి ఇచ్చేవారని గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఉపయోగించే కుట్టు మిషన్లు నిర్వహించడం అంత సులభంగా ఉండేది కాదని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న మిషన్లు మరింత సులభంగా పనిచేయడంతో పాటు అనేక ఆధునిక సదుపాయాలను కలిగి ఉన్నాయని చెప్పారు.తన క్రికెట్ కెరీర్‌ను ప్రస్తావిస్తూ మంత్రి సరదాగా స్పందించారు. "నేను టెస్ట్ ప్లేయర్‌ను. నిధుల కోసం నాయకులు కోరిన డిమాండ్ల విషయంలో కూడా నేను సెంచరీ కొడతానని హామీ ఇస్తున్నాను" అని అన్నారు. మహిళలు, యువత స్వయం ఆధారితంగా ఎదిగేలా వారికి అవసరమైన నైపుణ్యాలు, అవకాశాలు కల్పించాలని మంత్రి అన్నారు. "చేపలు పట్టడం



నేర్పించాలి. అలా చేస్తే వారు తమకు తాము ఆహారం సమకూర్చుకోవడంతో పాటు ఇతరులకు కూడా అండగా నిలవగలరు" అని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, యువతకు మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. తన క్రికెట్ కెరీర్‌లోనూ, మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడంలోనూ ప్రజల మద్దతు ఎంతో కీలకమైందని అన్నారు.

**"నేను పదవిలో ఉన్నంతకాలం మీ కోసం పనిచేస్తాను" అని ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు.**

యువత గురించి మంత్రి మాట్లాడుతూ, ముఖ్యంగా పాతబస్తీలోని యువతకు కమ్యూనిటీ నాయకులు, పెద్దలు సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఇతర ఉత్పాదక కార్యక్రమాల ద్వారా యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.TGMFC చైర్మన్ మొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ, కమ్యూనిటీ సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కు మద్దతు అందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి, మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ సాహెబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ, చీఫ్ విప్ & ఎమ్మెల్సీ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ శ్రీ బొగ్గారపు దయానంద్, అదనపు జిల్లా కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, TGMFC అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కెపిహెచ్ బిలో గజం భూమి రూ. 2.70 లక్షలు

- **మరోసారి రికార్డు ధరలకు అమ్ముడుపోయిన హౌసింగ్ బోర్డు భూములు**
- **రూ.47.14 కోట్ల మేర ఆదాయం**
- **హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి గౌతం**

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబరు 2:**

కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఓపెన్ ఫ్లాట్లకు మరోసారి భారీ ధర పలికింది. ఎటువంటి వివాదాలు లేని, అన్ని వసతులతో అభివృద్ధి చెంది మంచి డిమాండ్ ఉన్న కెపిహెచ్ బి ప్రాంతంలోని ప్లాట్లు (Open Plots) బహిరంగం వేలంలో రికార్డు ధరలకు అమ్ముడుపోయాయి. కెపిహెచ్ బి 7 ఫేజ్ లోని 16 ఎంఐజి ప్లాట్లకు బుధవారం నాడు బహిరంగ వేలం నిర్వహించగా, ఒక చదరపు గజం భూమిని 2.70 లక్షలకు (రెండు లక్షల డెబ్బై వేలకు) కొనుగోలు చేశారు. ఈ ప్లాట్ల బహిరంగ వేలం కోసం ఆగస్టు 10 వ తేదీన హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్లాట్లకు చదరపు గజానికి కనీస ధర రూ. 1.60 లక్షలుగా నిర్ధారించగా, చదరపు గజం రూ.2.70 లక్షలకు అమ్ముడు పోయిందని, మరో ప్లాట్ ను చదరపు గజం రూ.2.36 లక్షలకు కొనుగోలు చేశారని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. ఇంకో రెండు ప్లాట్లను 2.06 లక్షలకు వేలం పాటలో కొనుగోలు చేసారని తెలిపారు. పూర్తి పారదర్శకంగా నిర్వహించిన ఈ వేలం పాటలో తమకు నచ్చిన ప్లాట్లను దక్కించుకోడానికి మొత్తం 19 మంది బిడ్డర్లు పోటీ పడ్డారు. బుధవారం నాడు బహిరంగ వేలంలో చదరపు గజం సగటు ధర సుమారు రూ.1.79 లక్షలు పలికిందని వివరించారు. ఈ విధంగా నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా హౌసింగ్ బోర్డ్ కు సుమారు రూ. 47.14 మేర ఆదాయం వచ్చిందని వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం వివరించారు.

# కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు సమావేశాలు

- **రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చ**

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:**





రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలువురు ఉన్నతాధికారులతో బుధవారం సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ (MoHUA) కార్యదర్శి కటికితాల శ్రీనివాస్, కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి వి. ఉమాశంకర్ లను తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు కలిశారు.రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలు, కేంద్ర–రాష్ట్ర సమన్వయంతో చేపట్టాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయా సమావేశాల్లో చర్చించారు. కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కటికితాల శ్రీనివాస్‌తో జరిగిన సమావేశంలో తెలంగాణలో పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం, పట్టణ మౌలిక వసతులకు సంబంధించిన కీలక



అంశాలపై చర్చించారు.కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి వి. ఉమాశంకర్‌తో జరిగిన సమావేశంలో రాష్ట్రంలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధి, రహదారి అనుసంధానం, జాతీయ రహదారులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో ముందుకు సాగేందుకు ఈ సమావేశాలు దోహదపడనున్నాయి.

## 420 హామీలు.. వెయ్యి రోజులు.. ఒక్క హామీ అమలు లేదు!
# కాంగ్రెస్‌పై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫైర్..

- **దమ్ముంటే ప్రజల ముందుకు రండి... ఎవరు పనిచేశారో తేల్చుకుందాం.. కాంగ్రెస్ కు మాధవరం సవాల్..**

**కూకట్ పల్లి సెప్టెంబర్ 2 వెలుతురు:**

వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి 420 బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వెయ్యి రోజులు దాటినా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని ఆరోపించారు. బుధవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, స్థానిక నాయకులతో కలిసి కృష్ణారావు మాట్లాడారు. ఎవరు పనిచేశారో.. ఎవరు పనిచేయలేదో ప్రజల సమక్షంలోనే తేల్చుకుందామని కాంగ్రెస్ నేతలకు ఆయన సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు తిప్పలు తప్పడం లేదన్నారు. రూ.4 వేల పింఛన్, ఒంటరి మహిళలకు నెలకు రూ.2,500, ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు, తులం బంగారం వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి , కేసీఆర్ కిట్, రూ.5 భోజనం, ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అమలైన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని ప్రచారం చేసుకుంటూనే.. మరోవైపు వారి కుటుంబాలపై ఆర్థిక భారాలు మోపుతోందని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలకు బాకీ పడిందంటూ వివరాలతో కూడిన 'బాకీ కార్డు'ను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు.బీఆర్‌ఎస్ హయాంలో బోయిన్‌పల్లి అభివృద్ధికి రూ.150 కోట్లు ఖర్చు చేశామని కృష్ణారావు తెలిపారు. రూ.100 కోట్లతో తాగునీటి వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు 20 వేల లీటర్ల ఉచిత నీటిని అందించామని తెలిపారు. ప్రస్తుతం ప్రజలకు నీటి బిల్లులు పంపిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో రూ.44 లక్షలతో అంబులెన్సులను సమకూర్చామని, వాటిపై ఉన్న తన ఫొటోలను కాంగ్రెస్ నేతల 'చిల్లర రాజకీయాలకు' నిదర్శనమని ఆరోపించారు.



**22ఏ పేరుతో పేదలను ఇబ్బంది పెడుతున్నారు**

బోయిన్‌పల్లిలోని అనేక ప్రాంతాలను 22ఏ పరిధిలోకి తీసుకురావడం ద్వారా స్థానిక ప్రజలను, పేదలను కబ్జాదారులుగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని కృష్ణారావు ఆరోపిం 0చారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అక్రమాలు, మోసాలను ఆధారాలతో సహా ప్రజల ముందు బయటపెడతామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆ ర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని మాధవరం కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, హరినాథ్, ఇర్ఫాన్, మక్కాల నర్సింగ్ రావు, నరేందర్ గౌడ్, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి భూగర్భ గనుల
# ప్రైవేటీకరణ వార్తలు పూర్తిగా అవాస్తవం

- **భూగర్భ గనులను ప్రైవేటీకరించే ప్రతిపాదన ఏదీ లేదు సింగరేణి యాజమాన్యం స్పష్టీకరణ**

**హైదరాబాద్ సింగరేణి భవన్, వెలుతురు సెప్టెంబర్ 2, 2026**

సింగరేణి భూగర్భ బొగ్గు గనులను ప్రైవేటుపరం చేస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటీకరించేందుకు ప్రస్తుతం సంస్థ వద్ద ఎటువంటి ప్రతిపాదన పరిశీలనలో లేదని పేర్కొంది.బాధ్యతాయుతమైన ప్రభుత్వ రంగ సంస్థగా, మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన సింగరేణి ప్రస్తుతం 21 భూగర్భ గనులు, 17 ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తోంది. తెలంగాణతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు బొగ్గును సరఫరా చేస్తూ దేశ ఇంధన భద్రతకు, పారిశ్రామిక అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్నట్లు వెల్లడించింది.

**నష్టాల్లో ఉన్నా భూగర్భ గనుల కొనసాగింపు**

సింగరేణిలోని భూగర్భ గనులు ఆర్థికంగా నష్టాల్లో ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతంలో ఉపాధి కల్పన, ఉద్యోగ భద్రతను దృష్టిలో ఉంచుకుని నష్టాలను సాధ్యమైనంత మేర తగ్గిస్తూ వాటిని కొనసాగిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐ ప్రక్రియను కూడా ఇప్పటికే విరమించుకున్నామని తెలిపింది భూగర్భ గనులను మూసివేయడం లేదా ప్రైవేటుపరం చేయడం కాకుండా వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, నిర్వహణ వ్యయాలను తగ్గించడం ద్వారా సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది.

**శాంతిఖని గనిపై ఈఓఐ కేవలం పైలట్ అధ్యయనం కోసమే**

భారీ నష్టాల్లో కొనసాగుతున్న శాంతిఖని భూగర్భ గనిలో ఉత్పత్తి కార్యకలాపాలను ఎండీఓ (మైన్ డెవలపర్ అండ్ ఆపరేటర్) విధానంలో నిర్వహించడం ద్వారా ఉత్పత్తి వ్యయాలను తగ్గించగలమా, శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐ ప్రక్రియను కూడా ఇప్పటికే విరమించుకున్నామని తెలిపింది నష్టాలను నివారించగలమా అనే అంశాన్ని అధ్యయనం చేసేందుకు మాత్రమే పైలట్ ప్రాజెక్టుగా ఒక ప్రతిపాదనను రూపొందించినట్లు యాజమాన్యం వివరించింది.ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 2వ తేదీన ఈఓఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ప్రకటన జారీ చేసి, ఆసక్తిగల సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించడం జరిగింది. తొలుత జనవరి 15వ తేదీ వరకు గడువు ఇవ్వగా ఏ సంస్థ కూడా ఆసక్తి వ్యక్తం చేయలేదు. అనంతరం గడువును జనవరి 22వ తేదీ వరకు పొడిగించగా ఒక సంస్థ మాత్రమే ముందుకొచ్చింది. అయితే తదుపరి దశలో ఆ సంస్థ కూడా ఈ ప్రక్రియలో కొనసాగేందుకు సంసిద్ధత వ్యక్తం చేయలేదు. ఈ ప్రతిపాదనకు తగిన స్పందన లభించకపోవడంతో దానిని విరమించుకున్నట్లు సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది.శాంతిఖని గనికి సంబంధించి జారీ చేసిన ఈఓఐని ఆధారంగా చేసుకుని సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటుపరం చేస్తోందని ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని యాజమాన్యం పేర్కొంది. శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐ ప్రక్రియను కూడా ఇప్పటికే విరమించుకున్నామని తెలిపింది. భూగర్భ గనులను మరింత సమర్థ వంతంగా నిర్వహించడం, నష్టాలను తగ్గించడం, సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చడం ద్వారా తెలంగాణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను పరిరక్షించడంతో పాటు భవిష్యత్తులో మరింత ఉపాధి కల్పించడమే సింగరేణి యాజమాన్యం ప్రధాన లక్ష్యమని పేర్కొంది. శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐ ప్రక్రియను కూడా ఇప్పటికే విరమించుకున్నామని తెలిపింది వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఇటువంటి వార్తలను ప్రచురించడం వల్ల ఉద్యోగులు, వారి కుటుంబాలు, ప్రజల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

# కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ

**ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 02:**

ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత–జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు బుధవారం కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్‌లను కలిశారు. తెలంగాణ వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో కొబ్బరి అభివృద్ధి బోర్డు కార్యాలయం..

తెలంగాణలో కొబ్బరి సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రాంతీయ కొబ్బరి అభివృద్ధి బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాలయం ద్వారా రైతులకు నాణ్యమైన నాటుసరకులు, సాంకేతిక మార్గదర్శకత్వం, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ తదితర అంశాల్లో మెరుగైన సహకారం అందుతుందని తెలిపారు.

## ఆయిల్‌పామ్ రైతులకు రూ.25 వేల MGP..

తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతున్నందున రైతులకు ధరల భద్రత కల్పించేందుకు ఆయిల్‌పామ్ తాజా పండ్ల గెలలకు (Fresh Fruit Bunches) కనీస హామీ ధర (MGP) క్వింటాల్‌కు రూ.25,000గా నిర్ణయించాలని కేంద్ర మంత్రిని కోరారు. సాగు వ్యయం, పెట్టుబడులు, ద్రవ్యోల్బణం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని MGPని కాలానుగుణంగా సవరించే విధానం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో ప్రాంతీయ ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రం..

దేశంలో ఆయిల్‌పామ్ పరిశోధనకు సంబంధించి కీలక సంస్థగా ఉన్న ICAR–IIOPRకు అనుబంధంగా తెలంగాణలో ప్రాంతీయ ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించడానికి, స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని వివరించారు.

## పప్పుధాన్యాలు, నూనెగింజల100 శాతం సేకరణకు అనుమతి..

తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే పప్పుధాన్యాలు, నూనెగింజలు, మొక్కజొన్న, జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను మంత్రి తుమ్మల కేంద్ర మంత్రికి వివరించారు. రైతుల్లో విశ్వాసం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద పంటల ఉత్పత్తిలో 100 శాతం వరకు సేకరించేందుకు అనుమతించాలని కోరారు. ముఖ్యంగా కందులు, పెసలు, మినుములు, శనగ వంటి పప్పుధాన్యాలతో పాటు నూనెగింజల పంటలకు ప్రస్తుతం ఉన్న పరిమితి 25 శాతం నుండి 100 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర, మార్కెట్ భద్రత కల్పించడంతోపాటు రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని మంత్రి తెలిపారు.మొక్కజొన్న, జొన్న పంటలను రాష్ట్ర ప్రభుత్వమే సేకరిస్తుందని, ఈ పంటలను కూడా కేంద్రమే సేకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రిని మంత్రి తుమ్మల కోరారు. అయితే పప్పుధాన్యాలను సేకరిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి, జొన్న, మొక్కజొన్న విషయాన్ని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## PM-RKVY కింద తెలంగాణకు అదనపు నిధులు..

PM–RKVY–Per Drop More Crop కార్యక్రమం కింద తెలంగాణకు అవసరమైన నిధులను పెంచాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. సూక్ష్మ సాగునీటి పద్ధతుల విస్తరణ ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడంతోపాటు, వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేందుకు రైతులకు మరింత సహకారం అందించవచ్చని తెలిపారు.తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పలు కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. కేంద్రం నుంచి సానుకూల సహకారం లభిస్తే రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల ఆదాయ భద్రతకు మరింత ఊతం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## ముసాయిదా విత్తన చట్టంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి..

కేంద్ర ప్రభుత్వం ముసాయిదా విత్తన చట్టాన్ని తీసుకొచ్చి ఇప్పటికే 9 నెలలు గడిచిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం సూచించిన సవరణలను పరిగణనలోకి తీసుకుని పూర్తిస్థాయి విత్తన చట్టాన్ని వీలైనంత త్వరగా అమలులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడటంతో పాటు నకిలీ, నాసిరకం విత్తనాలను అరికట్టేందుకు పటిష్టమైన చట్టపరమైన వ్యవస్థ అవసరమని వివరించారు. ముసాయిదా చట్టంపై రాష్ట్రాలు సూచించిన సవరణలను త్వరగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను పూర్తి చేసి సమగ్ర విత్తన చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రానికి అదనంగా PMAY-G ఇళ్లు..

ప్రధానమంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ (PMAY–G) కింద రాష్ట్రానికి అదనంగా ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరు చేసిన విధంగా తెలంగాణలోను ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. రాష్ట్రంలో గృహాల అవసరం అధికంగా ఉన్న నేపథ్యంలో తెలంగాణకు అదనంగా PMAY–G ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి అదనంగా ఇళ్లు మంజూరైతే, రఘునాథపాలెం మండలంలోని అర్హులైన పేద కుటుంబాలకు కూడా తగిన మేర ఎక్కువ ఇళ్లు కేటాయించే అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రికి వివరించారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ..రాష్ట్రానికి అదనంగా PMAY–G ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత–జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ను బుధవారం కలిశారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ గృహ నిర్మాణానికి సంబంధించిన అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ (PMAY–G) కింద రాష్ట్రానికి అదనంగా ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. తొలి దశలో రాష్ట్రానికి మంజూరైన ఇళ్లలో రఘునాథపాలెం మండలానికి 1,300 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయని, అయితే మండలంలో దాదాపు 9,000 ఎస్టీ కుటుంబాలతో పాటు ఇతర పేద, అర్హులైన కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్నారని వివరించారు.రాష్ట్రంలో గృహాల అవసరం అధికంగా ఉన్న తెలంగాణకు అదనంగా PMAY–G ఇళ్లు మంజూరు చేసేలా కేంద్ర స్థాయిలో చొరవ తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి అదనంగా ఇళ్లు మంజూరైతే, రఘునాథపాలెం మండలంలోని అర్హులైన పేద కుటుంబాలకు కూడా తగిన మేర ఎక్కువ ఇళ్లు కేటాయించే అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రికి వివరించారు.

# కుట్టు మిషన్ల పథకం ప్రొక్యూర్‌మెంట్ సెప్టెంబర్ 7లోపు పూర్తి చేయాలి

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:**

మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కుట్టు మిషన్ల పథకం దరఖాస్తులు, ప్రొక్యూర్‌మెంట్, టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. కుట్టు మిషన్ల కోసం ఇప్పటివరకు వివిధ జిల్లాల నుంచి 1,80,170 దరఖాస్తులు అందినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సెప్టెంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.కుట్టు మిషన్ల ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన షెడ్యూల్, టెండర్ల తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. సెప్టెంబర్ 7వ తేదీలోపు ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 15 తర్వాత ప్రీ–బిడ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వెయ్యి కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన నియోజకవర్గాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, మహిళా సంఘాలు, గ్రామ పంచాయతీల సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యేలోపు అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కుట్టు మిషన్ల పథకం అమలుపై సమీక్షిస్తామని మంత్రి తెలిపారు.

## బీసీ కుల సంఘాల కార్పొరేషన్లకు మౌలిక సదుపాయాలు

ఇటీవల వివిధ బీసీ కుల సంఘాల కార్పొరేషన్లకు ఎన్నికైన చైర్మన్లకు కార్యాలయాలు, మౌలిక సదుపాయాలు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని మంత్రి ఆదేశించారు.బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణం, వాటి పురోగతి తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు.

## బీసీ గురుకులాలపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలోని 327 మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల పనితీరు, మౌలిక సదుపాయాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలపై మంత్రి సమీక్షించారు.327 గురుకుల పాఠశాలల్లో ప్రస్తుతం 22 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉన్న నేపథ్యంలో మిగిలిన పాఠశాలలకు అవసరమైన భవనాలు, స్థలాలపై సమగ్ర నివేదికను ఈ నెల 15వ తేదీలోపు అందించాలని ఆర్‌సీవోలను ఆదేశించారు.కొన్ని ప్రాంతాల్లో బీసీ గురుకులాలకు స్థలాలు అందుబాటులో ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో స్థలాలు లేని పరిస్థితిపై నియోజకవర్గాల వారీగా నివేదిక రూపొందించాలని సూచించారు. అవసరమైన చోట్ల జిల్లా కలెక్టర్ ద్వారా స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం బీసీ సంక్షేమ శాఖకు చెందిన నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఒక నియోజకవర్గంలో మంజూరైన మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలు ఇతర నియోజకవర్గాల్లో కొనసాగుతున్న వాటిని గుర్తించి, మంజూరైన నియోజకవర్గంలోనే పాఠశాల నిర్వహణకు అనువైన భవనాలను గుర్తించి షిఫ్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టళ్లలో భవనాల అద్దెలు, ఇతర పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించేందుకు బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ, ఎంజేపీ సెక్రెటరీ, ఫైనాన్స్ సెక్రెటరీలతో సమావేశమై సమస్యలను క్లియర్ చేసుకోవాలని సూచించారు.గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు యూనిఫాంలు, షూస్, ఇతర మౌలిక సదుపాయాలు ఎంతవరకు పూర్తయ్యాయో, తక్కువ శాతం మాత్రమే పూర్తయిన పాఠశాలలు ఏవో గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లపై సమీక్ష

ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్పెషల్ కేసులకు సంబంధించి గతంలో మంజూరైన స్కాలర్‌షిప్‌లు, వచ్చిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు తదితర అంశాలపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.

## కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో 2023–26 మధ్య వచ్చిన దరఖాస్తులు, క్లియర్ చేసిన చెక్కులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## బీసీ స్టడీ సర్కిల్‌ను ఆధునికీకరించాలి

మారుతున్న కాలానికి అనుగుణంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా నాణ్యమైన శిక్షణ అందించాలని మంత్రి సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీ వివిధ ప్రాంతాల్లో అధ్యయనం చేసి, గ్రూప్స్, పోలీస్ ఉద్యోగాలతో పాటు వివిధ పోటీ పరీక్షలు, నైపుణ్య శిక్షణలకు సంబంధించి అనుసరించాల్సిన విధానాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

## గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల పంపిణీపై ఆరా

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల భద్రత కోసం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఎంతమందికి అందించారో మంత్రి సమీక్షించారు.రాష్ట్రంలో సుమారు 50 వేల మంది గీత కార్మికులు ఉండగా, 40 వేల మంది శిక్షణ పూర్తి చేసుకున్నట్లు అధికారులు వివరించారు. శిక్షణ పూర్తి చేసిన వారిలో ఎంతమందికి రక్షణ కిట్లు అందించారో వివరాలు సేకరించి, మిగిలిన వారికి కూడా త్వరగా అందించాలని మంత్రి ఆదేశించారు.ప్రతి గ్రామంలో కనీసం 10 రక్షణ కిట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నీరా కేఫ్, నందనం రీటెండర్లపై ఆదేశాలు

నీరా కేఫ్‌కు సెప్టెంబర్ 7వ తేదీలోపు రీటెండర్ నిర్వహించాలని, నందనం ప్రాజెక్టుకు సెప్టెంబర్ 15వ తేదీలోపు రీటెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## ప్రతి నియోజకవర్గంలో మోడర్న్ దోబీఘాట్

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఒక మోడర్న్ దోబీఘాట్ ఏర్పాటు చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మొదటి దశలో ప్రామాణికంగా హుస్నాబాద్, హుజురాబాద్, చొప్పదండి, వేములవాడ నియోజకవర్గాల్లో మోడర్న్ దోబీఘాట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని ప్రతి పథకం, కార్యక్రమం లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బాలమాయాదేవి, ఎంజేపీ సెక్రెటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆత్మగౌరవమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 2:**

పేదవాడి కష్టం తెలిసిన ప్రభుత్వం తమది అని, గత ప్రభుత్వం వదిలి వెళ్లిన అప్పులు, పెండింగ్ బిల్లులు, ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను పరిష్కరిస్తూనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, అట్లూరి లక్ష్మణ్ కుమార్లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణను సుమారు 3,475 రోజులు పాలించిన గత ప్రభుత్వం రాష్ట్రంపై భారీగా అప్పుల భారాన్ని మోపి వెళ్లిందని మంత్రి అన్నారు. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం ఏర్పడినప్పటికీ సంక్షేమం, అభివృద్ధిని ఎక్కడా కుంటుపడనివ్వకుండా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, వడ్డీ చెల్లిస్తూనే.. పెండింగ్‌లో పెట్టిన బిల్లులను చెల్లిస్తూ.. ఆగిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ.. కొత్త అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. వాన వస్తే వాతలు మానిపోవు అనే నానుడి ప్రకారం ఇప్పుడు మా వెయ్యి రోజుల పాలనను విమర్శిస్తే గతంలో 3,475రోజుల పాలనలో బిఆర్ఎస్ చేసిన అన్యాయాలు, అక్రమాలు మాసిపోవని అన్నారు. గతం నుంచి వచ్చిన బాధ్యతలను నెరవేర్చడం ఒకవైపు.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం మరోవైపు. రెండు కళ్లలా ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ మా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. సర్పంచులు, కాంట్రాక్టర్లు, వివిధ అభివృద్ధి పనులు చేసిన వారికి గత పాలనలో పెండింగ్‌లో పెట్టిన బకాయిలను కూడా తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు."పనులు చేయించి బిల్లులు చెల్లించకుండా వదిలింది ఎవరు? ఇప్పుడు ఆ బకాయిలను చెల్లిస్తున్నది ఎవరు? ప్రజలకు అన్నీ తెలుసు" అని మంత్రి అన్నారు. త్వరలో మూడులక్షలకు పైగా పెన్షన్లను ప్రజలకు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్, విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు, పంటలకు ప్రోత్సాహకాలు తదితర కార్యక్రమాలను కలిపి గత 1,000 రోజుల్లో సుమారు ₹1.76 లక్షల కోట్లను రైతు సంక్షేమానికి వెచ్చించినట్లు తెలిపారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు ₹500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు. ఒక్క వరి పంటకే కాకుండా ప్రతి పంటకు రైతుకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో అవకతవకలతో వేలాది మంది నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత టిఎస్‌పిఎస్‌సి ని ప్రక్షాళన చేసి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించే ప్రక్రియను పునరుద్ధరించిందన్నారు. వేలాది ఉద్యోగాలను భర్తీ చేశామని, ఉద్యోగాల భర్తీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పేద పిల్లలు కూడా ధనిక పిల్లలతో సమానంగా పోటీ పడేలా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు.ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడంతో పాటు పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు.పేద పిల్లల చదువును ఖర్చుగా కాదు.. ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం ₹5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. నాలుగు విడతల్లో చెల్లింపులు జరుగుతున్నాయని, చివరి విడత బిల్లుల చెల్లింపులు కూడా ప్రారంభమయ్యాయని చెప్పారు. ఎకరం ₹100 కోట్లు, ₹200 కోట్లు, ₹300 కోట్లు విలువ చేసే ప్రాంతాల్లో కూడా పేదవాడి ఇల్లు ఉండాలి. పేదవాడు తలెత్తుకుని గౌరవంగా జీవించాలని అన్నారు. ఈ లక్ష్యంతో హైదరాబాద్ పరిధిలో 20 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్‌ను పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నామని వెల్లడించారు. అదనంగా 20 శాతం ఇళ్లను కలుపుకుని మొత్తం సుమారు 600 ఇళ్లను ప్రణాళికలో ఉంచామని చెప్పారు.సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంతో, భూమిలో అన్‌డివైడెడ్ షేర్‌తో కూడిన ఇంటిని లబ్ధిదారురాలి పేరుతో రిజిస్టర్ చేస్తామని తెలిపారు. . డబ్బు ఇచ్చినా.. పైరవీ చేసినా.. రాజకీయంగా ఒత్తిడి తెచ్చినా ఇల్లు రాదు. అర్హత ఉన్నవారికే ఇల్లు అని మంత్రి తేల్చి చెప్పారు. ఎన్నికలే మాకు రెఫరెండం. ప్రజలు ఎవరి వైపు ఉన్నారో వరుస ఎన్నికల్లో ఇచ్చిన తీర్పులే చెబుతున్నాయని అన్నారు.ఉపఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తు చేస్తూ, ప్రతిపక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. పనులే ప్రజల తీర్పును నిర్ణయిస్తాయని చెప్పారు. పేదవాడికి ఇల్లు ఇవ్వడం ఖర్చు కాదు.. ఆత్మగౌరవానికి పెట్టుబడి. గత ప్రభుత్వం వదిలిన అప్పులు మేము చెల్లిస్తున్నాం..పెండింగ్ బిల్లులు మేము తీర్చుతున్నాం..ఆగిపోయిన ప్రాజెక్టులను మేము పూర్తి చేస్తున్నాం..రైతుకు భరోసా ఇస్తున్నాం.

.నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నాం..పేద పిల్లలకు మెరుగైన విద్య అందిస్తున్నాం..పేదవాడికి సొంత ఇల్లు ఇస్తున్నాం.3,475 రోజుల పాలనకు.. 1,000 రోజుల ప్రజా పాలనకు తేడా ఇదే.దొరల పాలనకు.. ఇందిరమ్మ రాజ్యానికి తేడా ఇదే.అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.




# ఎస్. ఐ. ఆర్.

## ఓటరు ID ఆన్‌లైన్ ప్రక్రియ దశలు

**SIR 2026**
ప్రత్యేక సమగ్ర సంస్కరణ
మీ ఓటు, మీ హక్కు,
మీ బాధ్యత

### దశ 1 ఈ లింక్‌ను సందర్శించండి

https://voters.eci.gov.in/




- మీ మొబైల్ నంబర్‌తో లింక్ అయి ఉన్న వోటర్ ID కార్డు వివరాలు సిద్ధంగా ఉంచుకోండి.
- మీ మొబైల్ నంబర్‌తో లింక్ అయి ఉన్న ఆధార్ కార్డు వివరాలు సిద్ధంగా ఉంచుకోండి.

### దశ 2 వోటర్ ID కార్డు వివరాలు నమోదు చేయండి

మీ పేరు వివరాలు, చివరి ఓటరు జాబితా, తరువాత మీ మొబైల్ నంబర్, OTP పొంది, ఫారమ్‌ను పూర్తి చేయండి.

మీ మొబైల్ నంబర్ ఎంటర్ చేయండి → మీ మొబైల్‌కు వచ్చే OTP పొందండి → OTP ఎంటర్ చేసి నిర్ధారించండి

### దశ 3 ఆధార్ ధృవీకకణ & అదనపు వివరాలు

AADHAAR

మీ తల్లిదండ్రుల వివరాలు 2002 ప్రత్యేక సవరణ జాబితాలో లేనిపక్షంలో మీరు దారి మళ్లించబడి, ఆధార్ నంబర్, ఆధార్ వివరాలు, OTP, ఆపై ఆధార్ OTP నమోదు చేయండి.

ఆధార్ నంబర్ ఎంటర్ చేయండి → మీ మొబైల్‌కు వచ్చే OTP పొందండి → ఆధార్ OTP ఎంటర్ చేసి నిర్ధారించండి

మీ తల్లిదండ్రుల 2002 ప్రత్యేక సవరణ జాబితాలో లేకపోతే, 'లేను – 2002 SIR జాబితాలో పేరు లేదు' అనే option ఎంచుకోండి.

2002 SIR ప్రత్యేక సవరణ జాబితాలో తల్లిదండ్రుల వివరాలు
లేను – 2002 SIR జాబితాలో పేరు లేదు

- మీ వివరాలు / జీవిత భాగస్వామి వివరాలు పూర్తి చేయండి
- ఆధార్ నంబర్ ఎంటర్ చేయండి
- పాస్‌పోర్ట్ సైజు ఫోటో (2 MB కన్నా తక్కువ పరిమాణంలో) అప్‌లోడ్ చేయండి
- సమర్పించు పై క్లిక్ చేయండి
- మీ SIR డేటా సమర్పించినట్లు అంగీకార పత్రం మీకు లభిస్తుంది.

**డౌన్‌లోడ్ చేసిన రసీదు, ప్రింట్ తీసుకుని, మీ BLO ను కలిసినప్పుడు అందించండి.**

**అంగీకార పత్రం**
మీ SIR డేటా విజయవంతంగా సమర్పించబడిండి.
Acknowledgement No. : SR2026XXXXXXXXXX
తేదీ & సమయం : 19/08/2026 10:30 AM
Download Receipt

అంగీకార పత్రం (రసీదు) స్క్రీన్ షాట్ తీసి, మీ వాట్సాప్‌లో సేవ్ చేసుకోండి.

సరళంగా ఉపయోగం కోసం ఈ సమాచారం అందించబడింది | అశ్విన్ | 98491 94366

## ఎస్. ఐ. ఆర్. SEP 1st అప్‌డేట్

- దశ 3 ఎంపిక చేసిన వారు – తల్లిదండ్రుల వివరాలు 2002 జాబితాలో లేనివారు, మీ EPIC నంబర్‌పై మీ B. L. O కి నోటీసు అందినట్లయితే,
- దయచేసి మీ B. L. O ని సంప్రదించండి (మరిన్ని వివరాలకు EC వెబ్‌సైట్ చూడండి)
- మీ విద్యాసంరర ధ్రువపత్రం (SSC, ఇంటర్, డిగ్రీ లేదా P. G) లో ఏదో ఒకటి ఫోటోకాపీ సమర్పించండి.
- మీ B. L. O SIR నోటీసుతో మీ ఫోటో తీసి, రిజిస్టర్‌లో మీ సంతకం తీసుకుంటారు.
- ఇదదే మీ SIR ఓటరు ID నోటీసు అప్‌డేట్ పూర్తవుతుంది. 2026 అక్టోబర్ 19 తర్వాత పూర్తి తుది జాబితాలు ప్రచురించబడతాయి.

SIR నోటీసు లేదా EPIC నంబర్
విద్యాసంర్థంధ ధ్రువపత్రం: SSC, ఇంటర్, డిగ్రీ, P. G
సంతకం ఇక్కడ
అక్టోబర్ 19 2026

**గమనిక!**
మీ వివరాలు, అప్‌డేట్ చేసి, బలమైన ఓటరు జాబితాలో మీ పేరు నిర్ధారించుకోండి.

ప్రజా ప్రయోజనాల కోసం
**అశ్విన్ నల్లారి నాయుడు** 98491 94366

**మీ ఓటు • మీ హక్కు • మీ బాధ్యత**

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com